సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

## ఎల్బీనగర్ సర్కిల్ 4లో నిబంధనలు అతిక్రమించి

# అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణానికి కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఐ డోంట్ కేర్ అంటూ యథేచ్ఛగా సెల్లార్ లతో బహుళ అంతస్తులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా పొందుపరిచిన చట్టం టీఎస్ బి పాస్ ఈ టి ఎస్ బి పాస్ చట్టం భవిష్యత్ తరాలలో దృ్యాఎష్టిలో ఉంచుకొని పలు నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. కానీ కొందరు అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ నిబంధనలు ఎదేచగా ఉల్లంఘించి తమ ఇష్టానుసారంగా కొందరు అక్రమా నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్ జోన్ పరిధిలో అంతులేని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలపై తరచుగా మీడియాలో కథనాలు వస్తూనే ఉన్నాయి. కొందరు నిర్మాణదారులు రెండ ంతస్తులకు అనుమతులు తీసుకొని మూడు నాలుగు అంతస్తులు నిర్మించడం మరికొందరు డొమెస్టిక్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే వాటిని పరిశీ లించి లోపే నిర్మాణాలు పూర్తవుతున్నాయి. ఎల్బీనగర్ సర్కిల్ 4, మనసురాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్ ఎదురుగా ఓ నిర్మాణదారుడు నిబంధనలు అతిక్రమించి సెల్లార్ నిర్మాణం చేపడుతున్న అధికారులు స్పందించట్లేదని మిగతా 2లో

## సంత్ సేవాలాల్ మహారాజ్

# సేవలు ఆదర్శనీయం

## ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్.బి. నగర్ ఫ్లై ఓవర్ క్రింద బంజారా నాయకులు ఎర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు. కార్యక్రమంలో నాగోల్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాయకులు రమావత్ రవి నాయక్,లింగం గౌడ్,రామావత్ రాములు నాయక్,ఆంగోత్ శ్రీనివాస్, కేతా వత్ గోపాల్ నాయక్,సభావత్ కృష్ణ నాయక్, చౌహాన్,కేతావత్ జగన్,శ్రీశైలం,ఇస్లావత్ లక్ష్మణ్,ఇస్లావత్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యుగయుగాలకు స్ఫూర్తి ప్రదాత

# ధర్మభిక్షం

- మగ్దూంభవన్‌లో ధర్మభిక్షం 102వ జయంతి వేడుకలు.
- హాజరైన సిపిఐ నేతలు కూనంనేని, చాడ , పల్లా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు, లోక్సభ మాజీ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం చేసిన ఉద్యమాలు, వాటి ఫలితాల కారణంగా తాను ఇప్పటికీ ప్రజల్లో సజీవంగా ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం హిమాయత్ నగర్, మగ్దూం భవన్లో ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని ప్రసంగిస్తూ... మిగతా 2లో

## వరద ముంపు నివారణకు

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రానున్న వర్ష కాలంలో వరద ముంపు నివారణకు జోనల్ వారీగా పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. గురువారం సి.డి.ఎం.ఏ కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఈ.ఎన్.సి, సి.ఈ,లు జోనల్ ఎస్.ఈ, ఇరిగేషన్ ఎస్.ఈ, లతో కలిసి ముఖ్య కార్యదర్శి మా న్సూన్ ప్రిపరేషన్ ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ఏరియా లో వర్షాకాలంలో ముంపుకు గురయ్యే కాలనీ ల వివరాలు, ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాల వివరాలు అవసరమైన మిగతా 2లో

# ఘనంగా 285వ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ :: బంజారా ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సింగరేణి కలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్త్యా వెంకటేష్ నాయక్ గారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు హిత బోధన చేస్తూ సన్మార్గంలో నడిపిస్తూ మద్యపానం మాంసాహారము తీసుకోకూడదని సేవలాల్ మహారాజ్ బంజారాలకు చెప్పడం జరిగింది శివలా మహారాజయంతి సెలవుదినంగా ప్రకటించాలని కుల సంఘాల పోరాటం ద్వారా ఈరోజు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారు మరియు వారి మంత్రివర్గం సేవలాల్ మహారాజ్ గారి జయంతి నాడు సెలవు దినంగా ప్రకటించడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి గారికి వారి మంత్రి వర్గానికి బంజారా తరఫునుంచి ధన్యవాదాలు తెలుపడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రామావత్ శంకర్ నాయక్ గారు పవన్ రాథోడ్ గజా నాయక్ విజయ్ నాయక్ దసరత్ నాయక్ రాజు నాయక్ లక్ష్మణ్ నాయక్ దేవి సరోజ చిట్టి తదితరులు ఈ కార్యక్రమంలో.




## చెరువు కబ్జాకు బాధ్యులైన సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి : బిజెపి శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందుగల ఏకైక ఎర్రకుంట చెరువు నిరంతరంగా కబ్జాల గురి కావడం కాకుండా చర్యలు తీసుకోవాలని, చెరువు కబ్జాకు బాధ్యులైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రగతి నగర్ నందు కలిగిన ఏకైక చెరువు ఎర్రకుంట ఐరన్ ఫెన్సింగ్ తొలగించి కబ్జా చేసుకుని నిర్మాణ ప్రయత్నాలు చేస్తున్నారని ఏప్రిల్లోనే (2023) కలెక్టర్ నుండి కమిషనర్ దాకా ఫిర్యాదు చేసిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అలుసుగా చేస్తుకున్న కబ్జాదారులు హందా నుంచి అనుకున ప్రాంతాల్లో ఇరిగేషన్ అనుమతి ఎన్ఓసి లేకుండానే అనుమతులు పొంది ఫెన్సింగ్ వేసుకొని, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ఆక్రమించుకుని నిర్మాణ అనుమతులు పొంది, నిర్మాణ పనులు చేస్తున్నారని తెలిపారు. ప్రసుతం రాష్ట్ర ముఖ్యమంత్రి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలుపై చర్యలు తీసుకుంటుంటే, నిజాంపేట్ కార్పొరేషన్ లో బిఆర్ఎస్ నాయకుల చెరువు కబ్జాలపై స్థానిక నాయకులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా చెరువులు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్, ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, 32 యువజన అధ్యక్షులు శ్రీనివాస్, బీజేవైఎం ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ సర్కిల్ 4లో నిబంధనలు అతిక్రమించి అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి** :స్థానికులు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణంలో సెల్లార్లకు అనుమతులు లేకున్నా ,నిర్మాణాలు చేపడుతున్నా చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూసినట్లు వ్యవహరిస్తున్న తీరు వెనుక అంతర్యం ఏమిటని సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు నిర్మాణం దారుడు కి వత్తాసు పలుకుతున్న వైనం మనకు కనిపిస్తూనే ఉంది. ఇప్పటివరకు ఈ అక్రమ నిర్మాణదారుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు సామాజిక కార్యకర్తలు టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. మరి అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూద్దాం.

# వరద ముంపు నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** :నిధుల కోసం కూడా జోన్ ల వారీగా ప్రణాళిక ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అట్టి ప్రణాళికలో ఏడాదికి అయ్యే ఖర్చు వివరాలు ఉండాలన్నారు. మ్యాన్ హోల్స్, క్యాచ్ ఫిట్ ఏరియాలో వరద వలన ప్రమాదాలు జరగకుండా ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలి అన్నారు. సి.ఆర్.ఎం.పి రోడ్డు పైన ఉన్న మ్యాన్ హోల్స్ ప్రమాదాలు సంభవించకుండా రోడ్డుకు సమాంతరంగా యెత్తు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్ష కాలం నాటికి నాలా పూడికతీత పూర్తి చేయాలని, అదే విధంగా స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల అసంపూర్తి పనులను పూర్తి చేసి వచ్చే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరద ముంపు నివారణ కోసం చేపట్టిన నాలా అభివృద్ధి పనుల వలన ఇప్పటి వరకు అనేక కాలనీలలో ముంపు నివారణకు జరిగిన నేపథ్యంలో మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాలా అభివృద్ధి పనుల లో జిహెచ్ఎంసి కి చుట్టూ ప్రక్కల మున్సిపాలిటీ లో పనులను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ ఎస్.ఎన్.డి.పి ద్వారా చేపట్టడం మూలంగా ముంపు నివారణ సమస్య పూర్తిగా తీరే అవకాశం ఉన్నందున అట్టి ప్రతిపాదించిన పనుల లో ముఖ్య పనులు చేపట్టేందుకు పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో దశ సి.ఆర్.ఎం.పి పనులు కూడా చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని ఈ.ఎన్.సి ని ఆదేశించారు. వాటర్ లాగింగ్ పాయింట్ మేజర్ 101, మీడియం 127, మైనర్ 92 కాగా అట్టి పాయింట్ లను రోడ్ మ్యాప్ గుర్తించే ఏర్పాట్లను చేయాలని అన్నారు. వాటర్ లాగింగ్ పాయింట్ లతో పాటు పనికి రాని బోర్ వెల్స్ లను కూడా గుర్తించి వాటి వలన ప్రజలకు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పై వరద నీరు నిలిచిన సందర్భంలో ప్రమాదాలు సంభవించకుండా సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా స్టార్మ్ వాటర్ నాలా లో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డు లతో పాటు మేష్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఈ.ఎన్.సి జియా ఉద్దీన్, సి.ఈ లు దేవానంద్, కిషన్, జోనల్ కమిషనర్లు రవికిరణ్, వెంకటేష్ దోత్రె, అభిలాష అభినవ్, పంకజ, వెంకన్న, జోనల్ యస్.ఈ లు రత్నాకర్, అశోక్ రెడ్డి, చిన్నారెడ్డి, చార్మినార్, శేరిలింగంపల్లి జోనల్ యస్.ఈ లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఏసీపీ కే.శ్రీనివాసరావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నేరాలు, ఘోరాలు జరగకుండా అదుపు చేసేందుకు పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని ఏసీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.శ్రీనివాసరావు అన్నారు. గురువారం కూకట్పల్లి డివిజన్ ఏసీపీగా నూతనంగా నియమితులైన కే.శ్రీనివాసరావును కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెంకటగిరిలో శ్రీ సరస్వతిమాత పూజా కార్యక్రమం

### -హాజరైన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: శ్రీ జగన్నాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటగిరిలో గురువారం శ్రీ సరస్వతీమాత పూజా కార్యక్రమం అత్యంత వైభవ ంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వ ర్, పులిరాం, బడుగు సతీష్, సందీప్, నాగరాజ్, భానుతేజ, కమిటీ అధ్యక్షులు ప్రఫుల్ కుమార్ సాహు, కార్యదర్శి దిగంబర్ పాండే తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. ..

## బాబా ఆలయానికి వెండి శఠగోపం కానుక



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయానికి గురువారం భక్తులు వెండి పాదుకల శఠగోపం, వెండి పళ్లెం కానుకగా ఇచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం వారు ఈ శఠగోపాన్ని, పళ్లెమును ఆలయ అర్చకులకు అందించారు. వీటిని ఆలయ కమిటీ సభ్యుడు, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బడుగు సతీష్, మల్లీశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి బాబా దేవాలయానికి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎం.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీశైలం యాదవ్, జాయింట్ సెక్రటరీ బరిగెల జ్ఞానేశ్వర్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ంయుగయుగాలకు స్ఫూర్తి ప్రదాత ధర్మభిక్షం

**మొదటి పేజీ తరువాయి :**

స్వాతంత్రానికి పూర్వమే పాఠశాలలు, హాస్టల్లు ఏర్పాటు చేసి విద్యార్థులను నిజాం వ్యతిరేకోద్యమంలోకి రప్పించారని గుర్తు చేశారు. అనేక మంది రాజకీయ నాయకులు, వారి కుటుంబసభ్యులు ఆయన స్ఫూర్తితోనే రాజకీయాలలోకి వచ్చినట్లు ఇప్పటికీ చెబుతుంటారని అన్నారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. అమరజీవి ధర్మభిక్షం శతజయంతిని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఆయన చిన్నవయసులోనే కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ఆంధ్రమహాసభ, నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో అనేక మందినని ఆకర్షింపబడేలా చేశారని అన్నారు.గీత పనివారలను సంఘటిత పరిచి, జాతీయ స్థాయిలో సంఘాన్ని నిర్మించారని, ఆయన పోరాట ఫలితంగానే గీత పనివారలకు అనేక పథకాలు వచ్చాయని ఇప్పటికీ కొనసాగుతున్నాయని గుర్తు చేసుకుంటారని అన్నారు. పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ధర్మభిక్షం సాయుధ పోరాట వీరుడిగానే కాకుండా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.నల్లగొండ జిల్లాలో మూడు పర్యాయాలు మూడు వేర్వేరు శాసనసభ్యుడిగా గెలుపొందారని, రెండు సార్లు నల్లగొండ లోక్సభ సభ్యులుగా రెండు సార్లు గెలుపొందారని చెప్పారు. ధర్మభిక్షం కార్యకర్తలను కాకుండా నాయకులను తయారు చేశారని, ఆయన తయారు చేసిన వారు ఇతర పార్టీల్లో కూడా ఉన్నారని, మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి కూడా ఆయనను గురువుగా చెప్పేవారని గుర్తు చేశారు. అన్ని రాజకీయ పార్టీల వారు ఆయనను గురువుగా భావిస్తారని ఆయన అజాత శత్రువుగా చరిత్ర సృష్టించారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు సదానందం , గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బి.నాగభూషణం, ఎఐటియుసి నాయకుడు ప్రవీణ్కుమార్, టీచర్స్ యూనియన్ నాయకులు కోటిరెడ్డి, అయిప్సో నాయకులు కెవిఎల్, టిజెఎస్ నాయకుల పల్లె వినయ్ కుమార్, రాజు, శ్రీధర్, కె.రామ్మూర్తి (ఐఎఎల్)తదితరులు హాజరయ్యారు.

**Format C-1**

*(for candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)*

Name and address of candidate : ANIL KUMAR YADAV MANDADI
H.No. 20-1-587, Gollakidiki, Inside Puranapool, Hyderabad – 500064

Name of politicalparty : INDIAN NATIONAL CONGRESS

Name of Election : BIENNIAL ELECTION TO COUNCIL OF STATES-2024

*Name of Constituency : ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY CONSTITUENCY

I, ANIL KUMAR YADAV MANDADI,acandidatefortheabove-mentionedelection, declare for public information the following details about my criminal antecedents:

**(A)** Pending criminal cases

| Sl. No. | Name of Court | CaseNo.anddated | Status Ofcase(s) | Section(s) of Actsconcernedandbriefdescriptionof offence(s) |
|---|---|---|---|---|
| 1 | ACMM Court, Nampally, Hyderabad, | FIR No. 659/2020, P.S Banjara Hills, 15-3-2021 CC NO. 3862/21. | Summons | U/s. 147, 452, 332, 353, 506,504,341 r/w 149 I.P.C.Candidate was making a protest demonstration against the then Home Minister demanding action against culprits involved in a Rape case |
| 2 | IV ACMM at Nampally, Hyderabad | FIR No. 592/2016, CC No. 976/17 25-7-2017 | Issue BW | U/S 147, 353, 448, 427 r.w 149 IPCCandidate was protesting against the accident occurred dur to demolition of the floor at the Film Nagar Club |
| 3 | II-ACMM Court, Nampally, Hyderabad | FIR 189/2020 27-11-2020 | Copies | U/s 143,147,149,341,506 IPC Political Dharna/ Protest Programme |
| 4 | 9th ACMM Court, Hyderabad | FIR No. 324/2019 12-10-2019 | Under Investigation | U/s 341, 143, 151, 290 IPC Political Dharna/Protest at RTC Bus Bhavan. |
| 5 | 17th ACMM Court, Nampally, Hyderabad | FIR No. 393/ 2020 1-12-2020 CC No. 4629/2021 | Summons | U/s 341, 323, 506 r/w 34 IPC Political Dharna/ Protest |
| 6 | 1st ACMM Court, Nampally, Hyderabad | FIR No. 38/2021 19-01-2021 CC No. 8710/2023 | Summons | U/s 143, 147, 341, 290 r/w 149 IPC Protest programme at Raj Bhavan |
| 7 | 3rd ACMM Court, Nampally, Hyderabad | FIR No. 811/2023, 15-09-2023 | Under Investigation | U/s 353, 332, 504, 506 r/w 34 IPC and Sec 3 (1) of SC/ST (POA) Act Protest Programme |
| 8 | 1st ACMM, Nampally, Hyderabad | FIR 443/2023 17-10-2023 | Under Investigation | U.s 341, 353, 427 IPC and sec 21/76 of CPA r.w sec 34 of IPC Dharna/ Protest Programme at GHMC |
| 9 | 4th ACMM, Nampally, Hyderabad | FIR 240/2018 1-12-2018 CC No. 1632 of 2019 | Examination | U/s 34, 290 r/w 34 IPC and Sec 21/76 CPA Political Dharna/Protest |
| 10 | 16st ACMM, Nampally, Hyderabad | FIR 17/2021 CC NO. 2962/2021 28-01-2021 | Summons | U.s 143, 188,290, 341 r/w 149 IPC Political Dharna/ Protest |
| 11 | 9st ACMM, Nampally, Hyderabad | FIR 278/2017 CC No. 8484/2022 5-8-2017 | Trial | U/s 353, 506 r.w 34 IPC Political Dharna/ Protest |
| 12 | 14st ACMM, Nampally, Hyderabad | FIR No. 290/2022 CC No. 2832/2023 16-6-2022 | Summons | U.s 120(B), 143, 154, 147, 149, 341, 336, 427, 152, 153, 353 506 IPC r.w 34 IPC Protest/ Dharna at CM Camp office |
| 13 | 17th ACMM, Nampally, Hyderabad | FIR No. 42/ 2018 CC No. 513/2018 13-03-2018 | Summons | U/s 290, 341, 181 r.w 34 IPC Dharna/Protest Programme |
| 14 | 9st ACMM, Nampally, Hyderabad | FIR No. 292/2023 14-10-2023 | Under Investigation | U.s 153, 143, 341, 353 r/w 149 IPC 21/76 CPA Dharna/Protest Programme |
| 15 | 9st ACMM, Nampally, Hyderabad | FIR No. 309/2023 1-11-2023 CC No. 1007/2024 | Summons | U/s 290, 341 R/w 34 IPC, 21/76 CPA Dharna/Protest Programme |
| 16 | ACMM, Nampally, Hyderabad | FIR No. 166/2023 15-09-2023 | Under Investigation | U/s 353, 323, 324, 365, 504, 406 r/w 34 IPC, 3 (1)®(s) of SC/ST (POA) Act Dharna/Protest Programme |
| 17 | 11th MM, Kukatpally, Hyderabad | FIR No. 260/2019 21-05-2019 | Under Investigation | U/s 448, 506 IPC Dharna/Protest Programme |

**(B)** Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | **MaximumPunishment Imposed** |
|---|---|---|---|
| 1 | NIL | Not Applicable | **Not Applicable** |

సూర్య
శుక్రవారం
16 ఫిబ్రవరి 2024

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య గురువు శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలు చందానగర్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా లో ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.గిరిజనుల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన నిత్య కృషి ఫలుడు, గిరిజనులు మంచి చదువులు చదువుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశించిన మహానుభావుడని,దేశ ప్రజలు ముఖ్యంగా యువత ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి నాయక్, తిరుపతి నాయక్, హన్మంతు నాయక్,సీతారాం నాయక్,తుకారాం నాయక్,దశరత్ నాయక్ గోపి నాయక్,లక్ష్మణ్ నాయక్, కృష్ణ నాయక్, చందు నాయక్,జితేందర్ నాయక్, హరి నాయక్,ఈశ్వర్, శ్రీను నాయక్, కృష్ణ నాయక్, సుధాకర్,కమలాకర్,ఈశ్వర్,బాలు నాయక్,కాలనీ వాసులు,అంజద్ పాషా, మున్య నాయక్, గోపాల్ నాయక్,సుభాష్ నాయక్,అమర్ సింగ్ నాయక్, వెంకట్ రావు నాయక్, బాషా నాయక్,సురేష్ రాథోడ్,శివ,నరేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి అద్దె బస్సు డ్రైవర్లను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి

## రాష్ట్ర అధ్యక్షుడు రెంక రవి విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆర్ టి సి బస్ డ్రైవర్ల నియామకాల్లో అద్దె బస్సు డ్రైవర్లగా పనిచేస్తున్న తమ డ్రైవర్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆర్ టి సి అద్దె బస్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రేంక రవి , ప్రధాన కార్యదర్శి వంగాల రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . గురువారం కోఠి లోనీ హనుమాన్ టెక్డి ,బిసి సాధికారత భవన్ లో రాష్ట్రస్థాయి అద్దె బస్సు డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ఉన్న 3270 అద్దె బస్సులను నడుపుతున్న సుమారు 8000 మంది డ్రైవర్లకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. గత 15 ఏళ్లుగా ఆర్ టి సి లో బస్ డ్రైవర్లుగా అతి తక్కువ వేతనం రూ. 15వేల తో పనిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ డ్రైవర్ల మాదిరిగా తమకు ఎటువంటి ప్రత్యేక సౌకర్యాలు లేవని ఆవేదన చెందారు. గత ప్రభుత్వాలు తమకు బస్సు పాస్ సౌకర్యం కూడా కల్పించలేదన్నారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన, ప్రత్యేక బెనిఫిట్స్ లేవని చెప్పారు. ప్రస్తుతం ఆర్టీసీలో భర్తీ చేయబోతున్న 2వేల డ్రైవర్ పోస్టుల్లో ముందుగా తమకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై తాము సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అనంతరం తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని నేతలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, కోశాధికారి గొల్లపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జి గడ్డం శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, సహాయ కార్యదర్శి రవీందర్, శ్రీనివాస్, బట్ట శ్యాం, ప్రచార కార్యదర్శి బూడిద నరేష్, ఆర్గనైజ్ సెక్రెటరీ ఏ ఆర్ ప్రసాద్, ఎద్దు ప్రశాంత్, గౌరవ సలహాదారులు కాగితాల బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి ,ఎస్ బాలరాజు ,ఓ రమేష్ ,పాషా, ఓం నమశ్శివాయ, వివిధ జిల్లాల డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజ్యసభ సభ్యునిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్..!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సికింద్రాబాద్ నియోజకవర్గం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తనయుడు అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యునిగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది.సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను అనిల్‌కుమార్ యాదవ్ నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేసారు.తన తండ్రి విజయంకోసం అనిల్‌కుమార్ యాదవ్ చాలా కష్టపడ్డాడు.కానీ ఆస్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మళ్ళీ అంజన్ కుటుంబంలో ఆశలు పెరిగాయి.ప్రభుత్వం ఏర్పడిన దగ్గరనుండి పార్టీ వ్యవహారాల్లో వీరు చురుకుగా పాల్గొంటున్నారు.గతంలో ఒకసారి అనిల్ ముషీరాబాద్ శాసనసభ బరిలో కూడా నిల్చున్నారు. అనుకున్నట్లుగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనిల్‌కుమార్‌యాదవ్‌కు గొప్ప అవకాశం ఇచ్చిరాజ్యసభకు పంపాలని నిర్ణయించడంతో ముషీరాబాద్ని యోజకవర్గంలో ,సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవ ర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ శ్రేణు లు సంబరాలు చేసుకుంటు న్నాయి. కార్యకర్తల్లో ఇది మంచిజోష్‌ను నింపుతుందనడంలో సందేహం లేదు. ఈసారి హైదరాబాద్ లోనే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేస్థానాల్లో బోణీ చేయలేదు.దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో నగరానికి మంచి స్థానం ఉంటుందనే ఆశలు కాంగ్రెస్ శ్రేణుల్లో బలంగా ఉన్నాయి.అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సభ్యునిగాపంపాలని నిర్ణయించడం విశేషం.యువతకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా కాంగ్రెస్ వ్యూహాత్మక నిర్ణయం.బలమైన యాదవ్ సామాజిక వర్గానికి ఈ అరుదైన అవకాశం రావడం విశేషం.



రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఈ వ్యూహం మంచి ఫలితాలు ఇవ్వగలదనండంలో సందేహం లేదు!

# 'ఎలక్టోరల్ బాండ్స్‌పై సుప్రీం తీర్పు గొప్పది'

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ఎలక్టోరల్ బాండ్స్‌పై పారదర్శకత ఉండాలనే సుప్రీకం కోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నట్లు సామాజిక కార్యకర్త ఆళ్ళరామకృష్ణ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో పలు సార్లు ఎలక్టోరల్ బాండ్స్‌పేరున జరిగే అవినీతిపై ధ్వజమెత్తారని పేర్కొన్నారని . రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాలను బైటపెట్టాలనే సుప్రీంకోర్టు తీర్పును అన్నిపార్టీలు ఆహ్వానించాలని ఆళ్ళ రామకృష్ణ కోరారు..దీని ద్వారా ప్రజలకు పార్టీలపై నమ్మకం ఏర్పడుతుందన్నారు.



బంజారాల ఆరాధ్యదైవం,ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ గిరిజన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమవేశానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు. **(మేజర్ న్యూస్, కాప్రా)**



మౌలాలి రైల్వే స్టేషన్ ను సందర్శించి అనంతరం రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఏకే సిన్హా తో సమావేశము నిర్వహించారు. రైల్వే స్టేషన్ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్స్ లక్ష్మణ్ గౌడ్ నాదం, చల్ల ప్రభాకర్,, కొమ్ము నర్సింగరావు, బిజెపి సీనియర్ నాయకుడు రేగొండ వెంకటేశ్వర్లు, బీజేవైఎం డివిజన్ నాయకుడు బండారు అనిల్ పాల్గొన్నారు. **(మేజర్ న్యూస్, కాప్రా)**...

# రెడీ-టు-వేర్ కలెక్షన్‌తో విలాసవంతమైన కొత్త కోణాన్ని ఆవిష్కరించిన సింఘానియా



బంజారా హిల్స్ మేజర్ న్యూస్ : ఫ్యాషన్ ప్రపంచంలో వారసత్వం మరియు చక్కదనానికి పర్యాయపదంగా ఉన్న సింఘానియాస్, ప్రతిష్టాత్మక బంజారా హిల్స్ ప్రదేశంలో అంకితమైన రెండవ అంతస్తు షోరూమ్-దాని తాజా అదనంగా గ్రాండ్ ఓపెనింగ్ను గర్వంగా ప్రకటించింది. ఈ కొత్త స్థలం ప్రత్యేకంగా ధరించడానికి సిద్ధంగా ఉన్న దుస్తుల అద్భుతమైన శ్రేణిని ప్రదర్శించడానికి రూపొందించబడింది, వివేకం గల ఖాతాదారులకు సంప్రదాయం మరియు ఆధునికత యొక్క అతుకులు లేని సమ్మేళనాన్ని అందిస్తుంది. మా బంజారా హిల్స్ షోరూమ్లోని కొత్త రెండవ అంతస్తు మా పోషకులకు ఉత్తమమైనవి తప్ప మరేమీ అందించకూడదనే మా అచంచలమైన అంకితభావానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారుల నుండి ఎంచుకున్న, మా సేకరణలో విలాసవంతమైన పెళ్లి లెహెంగాల నుండి సొగసైన రిసెప్షన్ గౌన్లు మరియు పండుగ సల్వార్ సూట్ల వరకు విస్తృత శ్రేణి సున్నితమైన దుస్తులు ఉన్నాయి. అదనంగా, మా శాశ్వత క్లాసిక్ మరియు చిక్ కుర్తీలు నిరంతరం అభివృద్ధి చెందుతున్న పోకడల కంటే ముందు ఉండటానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.సింఘానియాను వేరుగా ఉంచేది మా బెస్పోక్ సేవలు, ఇక్కడ మా అంతర్గత ఫ్యాషన్ డిజైనర్లు మరియు నిపుణులు క్లయింట్లతో కలిసి వారి సార్టోరియల్ కలలను సాకారం చేస్తారు. ఇది మొదటి నుండి బెస్పోక్ సమిష్టిని సృష్టించడం లేదా ధరించడానికి సిద్ధంగా ఉన్న వస్త్రాన్ని అనుకూలీకరించడం అయినా, మా బంజారా హిల్స్ షోరూమ్ మీ అన్ని ఫ్యాషన్ అవసరాలకు సమగ్ర పరిష్కారాన్ని అందిస్తుంది. సింఘానియాలో, మేము చాలా కాలంగా భారతదేశం యొక్క గొప్ప నేత సంప్రదాయాలకు సంరక్షకులుగా ఉన్నాము, దేశవ్యాప్తంగా చేతివృత్తుల నైపుణ్యాలు మరియు హస్తకళను ప్రోత్సహిస్తున్నాము. నాణ్యత మరియు ప్రామాణికత పట్ల మా నిబద్ధతతో, మేము ప్రింటింగ్ యూనిట్లు, ఎంబ్రాయిడరీ యూనిట్లు, సిల్క్ స్పిన్నింగ్ యూనిట్లు మరియు మరిన్నింటిని జాగ్రత్తగా నిర్మించాము, స్థానిక సమాజాలను శక్తివంతం చేస్తూ ఫాబ్రిక్ ఉత్పత్తికి అత్యున్నత ప్రమాణాలను నిర్ధారిస్తాము.

# ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తా : ఉప్పల శ్రీనివాస్ గుప్త

## అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నియామక పత్రాలు అందజేత



ఎల్. బి. నగర్, మేజర్ న్యూస్: ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలుస్తామనిఅంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఐవిఎఫ్ వికారాబాద్ జిల్లా, పట్టణ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా నాగోల్ క్యాంపు కార్యాలయంలో గురువారం వారికి ఉప్పల శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. ఐవిఎఫ్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గా కల్వ శేషాద్రి, పిఆర్ఓ గా డి. గురురాజ్, సాంస్కృతిక కార్యదర్శిగా జి.గౌరీ శంకర్, మీడియా కమిటీ ఇంఛార్జి కె. ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎమ్. రాజు కుమార్, దోమ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ ఎమ్.హరీష్ కుమార్, సేవాదల్ కమిటీ సెక్రటరీ గా ఆర్. సతీష్ కుమార్, వికారాబాద్ పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడుగా కల్వ జగదీశ్వర్, ఉపాధ్యక్షుడిగా పోల వంశీకృష్ణ, సెక్రటరీ జి.ప్రణయ్ చంద్ర, కోశాధికారిగా కల్వ సాయి, జాయింట్ సెక్రటరీ ఎమ్.రఘురాం నియామకమైన వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఏర్పాటు చేసి10 సంవత్సరాలు పూర్తి అవుతుందని, దేశ వ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యుల పాపులేషన్ ఉందని, ఐవిఎఫ్ అన్ని రాష్ట్రాలలో చురుగ్గా పనిచేస్తూ ఆర్యవైశ్యల కోసం పోరాటం చేస్తుందన్నారు. ఆర్యవైశ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేస్తానని, మెరిట్ సాధించిన పేదలకు స్కాలర్షిప్ ఇప్పిస్తామన్నారు. గ్రామ, రాష్ట్ర స్థాయిలో ఐవిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆర్య వైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ఇకముందు కూడా అలాగే ఉండాలన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రిలిమినరీ పాస్ అయి ఐఏఎస్ చదువుతున్న 35 మందికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఐవిఎఫ్ యూత్ స్టేట్ జనరల్ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.


# 'మల్లి నిర్మలకు నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్యే సీటు ఇవ్వాలి'-వడ్డెర సంఘం ప్రతినిధులు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః వడ్డెర సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలుగా మల్లినిర్మల నెల్లూరి జిల్లాలో వడ్డెర సంఘం నేతగానే గాక సామాజిక సేవలో విశేష కృషిచేస్తున్నారు. జాతీయ అధ్యక్షురాలిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెర సామాజిక వర్గాల సంక్షేమానికి 24యేళ్ళగా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సేవలు అంది స్తున్నారు. ఉమ్మడి ఏపీలో రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వడ్డెర ఫెడరేషన్‌కు,వడ్డెర సంక్షేమానికి,భీమా సౌకర్యాలకు ఆమె కృషిచేసారు.ఉమ్మడి ఏపీలో సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్‌గా నామినేటెడ్ చేయబడ్డారు. నూతన ఏపీలో మహిళాఫైనాన్స్ డైరెక్టర్‌గా పని చేసారు.2016లో శ్రమశక్తి అవార్డును ఏపీ ప్రభుత్వం నుండి అందుకున్నారు.ఏపీలో సుమారు 40లక్షల మంది వడ్డెరులు ఉన్నారని మల్లి నిర్మల పేర్కొన్నారు.వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్యేసీటు కెటాయించాలని మల్లి నిర్మల కోరుతున్నారు.ఆమె అభిమానులు పెద్దసంఖ్యలో ఏపీ సీఎం జగన్‌ను కోరుతున్నారు.వడ్డెర సంఘం నేతలు-ఎత్తిరి మారయ్య, పిట్టమల్లేశ్, కొమ్మరాజు శేఖర్,దండుగుల మహేశ్,శివరాత్రి వెంకటేశ్‌లు మల్లి నిర్మలకు సంఘీభావంగా ఉన్నారు.నెల్లూరి జిల్లాలో వైయస్ఆర్ పార్టీ తరఫున ఏదైనా శాసనసభ సీటు ఇవ్వాలని కోరుతున్నారు. వడ్డెరుల సామాజిక గౌరవానికి,చైతన్యానికి, సమా జసేవకు తనకు టిక్కెట్టు ఇవ్వాలని మల్లి నిర్మల కోరుతున్నారు.



# బుక్ ఫెయిర్‌లో ఆకర్షిస్తున్న 2 పుస్తకాలు...!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పూరీజగన్నాథ్ ప్రముఖ సినీదర్శకులు ,పద్మశ్రీ బ్రహానందం ప్రముఖ సినీనటులు జీవిత విశేషాలతో రెండు పుస్తకాలు బుక్ ఫెయిర్ లో హాట్ ఫేవరేట్‌గా మెరుస్తున్నాయి. గతంలో రాంగోపాల్ వర్మ ప్రముఖ సినీదర్శకులు తన భావాలతో ఓ పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఈ పుస్తకం గొప్ప ఆకర్షణగా నిలించింది నాడు. ఇప్పుడు తాజాగా వచ్చిన పూరీ,బ్రహ్మానందం పుస్తకాలు బుక్‌ఫెయిర్‌లో సంచలనం సృష్టిస్తున్నాయి చెప్పడంలో అతిశయోక్తి కాదు!

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: బంజారాల ఆరాధ్య దైవము.అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు ఐఎస్ సదన్ కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు.గురువారం నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీ చింతల్ బస్తీలో ఘనంగా 285వ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డిపాల్గొనడం జరిగింది.శ్వేత మధుకర్ రెడ్డి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, రఘుపతి నాయక్, సోమ్లా నాయక్, కృష్ణ,దేవలాల్ నాయక్, మాల్యా భీమ్లా నాయక్, సోను నాయక్, సక్రిభాయి, తుల్చి భాయి, జకోలీ భాయి, కమలి, బుజ్జి భాయి, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న విజయా రెడ్డి



బంజారాహిల్స్, మేజర్‌న్యూస్ : సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 285 వ జయంతి ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని నంది నగర్ బస్ స్టాండ్, గల సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సంగ్ ప్రతినిధులు బంజారా సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిపి కాశిరెడ్డికి మిట్టకంటి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం నూతన ఎసిపిగా బాధ్యతలు స్వీకరించిన కాశిరెడ్డిని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మిట్టకంటి సత్తిరెడ్డితో పాటు యం.ఎస్.ఆర్ యూత్ సభ్యులు ఉన్నారు

# మేడారంలో మహాజాతర వేళ..

## డా.కేర్‌లో ఆరోగ్య జాతర



హైదరాబాద్ మేజర్ న్యూస్ : రెండేళ్లకు ఒకసారి జరిగే ఆసియాలోనే అతి పెద్దదైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర- 2024 సందర్భంగా డా.కేర్ హోమియోపతి యొక్క అన్ని తెలంగాణ బ్రాంచ్ లలో ఉచితంగా యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ పంపిణీ జరుగుతుంది. ఈ సందర్భంగా డా. కేర్ సిఎండి ఎ.యం రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పది పురాతనమైనది. తెలంగాణలో అతిపెద్ద జాతర అయినటువంటి సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా డా.కేర్ తరఫున ఏదైనా చేయాలి అన్న ఆలోచన వచ్చినపుడు క్రిందటి సంవత్సరం జాతర సమయంలో చాలా మంది ఇన్ఫెక్షన్ల భారీన పడటం గమనించామని , అందుకే ఈ యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ పిల్స్ వాడటం ద్వారా ఇన్ఫెక్షన్లు సోకకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని, ( ) అనే సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని ఈ యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ఇమ్యూనిటీ బూస్టర్ అందచేస్తున్నామని తెలిపారు.ఈ యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ వాడటం వలన జలుబు, దగ్గు, జ్వరం, చర్మ సమస్యలు,యూరిన్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు రాకుండా నివారించి, ఇమ్యూనిటీని పెంచుతాయి. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయి. ఎలాంటి డైట్ ను పాటించాల్సిన అవసరం లేదు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ ను చిన్న పిల్లల నుండి పెద్ద వారి వరకు ఏ వయస్సు వారైనా కూడా వాడవచ్చు అని అన్నారు.ఈ మందులను 8 నుండి 10 రోజులు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం 4 పిల్స్ ను వేసుకోవాలి.దీని వలన ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవ చ్చని,తెలంగాణలోని అన్ని హోమియోపతి బ్రాంచ్ లలో, ఆన్లైన్ ద్వారా 7337557853 నంబర్ కి ఫోన్ చేయడం ద్వారా ఉచితంగా కొరియర్ ద్వారా ఈ యాంటీ-ఇన్ఫెక్షన్ పిల్స్ పొందవచ్చని పేర్కొన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వికసిత్ భారత్ సంక్పయాత్రలో భాగంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు బౌద్ధనగర్ రామాలయం దగ్గర వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆధార్ కార్డ్ మార్పులు, హెల్త్ సెంటర్, బ్యాంక్ సేవలు, అయుష్మాన్ భారత్ తదితర కేంద్ర ప్రభుత్వ సేవలు ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంత్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కన్నాభిరాం, ఓంప్రకాష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నాగరాణి, యాదమ్మ, కొమరయ్య, సుబ్బారావు, శ్యామరాజ్, విశ్వనాథ్, అశోక్, రాజు, సత్యనారాయణలు పాల్గొన్నారు.



రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు ని ప్రకటించిన సందర్భముగా గురువారం అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ,మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుట్టం పురుషోత్తం ,గంథం నాగేశ్వరావు ,బన్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .(మేజర్ న్యూస్, కాప్రా)

# బిజెపిలో చేరిన చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి దంపతులు



హైదరాబాద్, ఫిబ్రవరి 2024: చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి దంపతులు తమ అనుచరులతో కలిసి భారాస పార్టీకి రాజీనామా చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో నిర్వహించిన సభలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం సమక్షంలో వారు భాజపాలో చేరగా.. వారికి భాజపా చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు బారాస మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, దేవుని ఎర్రవల్లి గ్రామ సర్పంచి సామ మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శివానందం, మాజీ సర్పంచులు జంగయ్య, వెంకటమ్మ విట్టలయ్య,కౌకుంట్ల రైతు సంఘం అధ్యక్షుడు నాగా ర్జున రెడ్డి, దేవుని ఎర్రవల్లి బీసీ సెల్ అధ్యక్షుడు రాము లు, మల్లారెడ్డి గూడ ఉప సర్పంచ్ రాధిక వెంకటేష్, ధర్మసాగర్ ఉప సర్పంచ్ రాజిరెడ్డి, అల్లవడ మాజీ సర్పంచి అనురాధ అమర్నాథ్ రెడ్డి, అత్తెల్లి శశిపాల్ రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి,వెంకటేష్, ఊరెళ్ళ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, దేవర మోహన్ రెడ్డి, కేసారం రాజు, చంద్రశేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మశ్చీందర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులతోపాటు సుమారు 500 మంది కార్యకర్తలు కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ అగ్రగామిగా ఎదిగిందని రమణారెడ్డి అన్నారు. భాజపా చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. 20 శాతం ఉన్న ఓట్ల కోసం 80% ఉన్న హిందువులను కాంగ్రెస్ పార్టీ వదులుకుంటాందని విమర్శించారు. బిజెపి ఎక్కడ మైనార్టీలకు వ్యతిరేకం కాకపోయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ బాయ్ కాట్ అనే నినాదంతో రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రచారం చేసి బిజెపిని గెలిపించాలని కార్యకర్తలను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు మాత్రం మోడీ గారికే.... ఈటెల రాజేందర్ గారు ఈ రోజు చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చేవెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి మల్గారి విజయలక్ష్మి రమణ రెడ్డి గారు,వారి కుమారుడు వైభవ్ రెడ్డి, దేవుని ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ సామ మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి,ధర్మసాగర్ ఉప సర్పంచ్ రాజి రెడ్డి, నాగార్జున రెడ్డి,బస్తేపుర్ మాజీ సర్పంచ్ జంగయ్య మరియు పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పరిపాలన పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో మాజీ మంత్రివర్యులు బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ. ఈటల రాజేందర్ గారు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే .. రత్నం గారు, జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి గారు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు రంగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కిరణ్,సురేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, అనంత రెడ్డి మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ...

# ఎస్పీ గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో 'ఇండియా రీసెర్చ్ చాప్టర్' ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎస్ పీ గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో గ్రోయింగ్ ఇండియన్ మార్కెట్పై ఎసెన్షియల్ ఇంటెలిజెన్స్ అందించడానికి 'ఇండియా రీసెర్చ్ చాప్టర్' ను ప్రారంభించినట్లు ఇండియా లీడర్షిప్ కౌన్సిల్ (ఎస్ పీ గ్లోబల్, క్రిసిల్) హెడ్, ఎస్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ చీఫ్ డేటా ఆఫీసర్ అభిషేక్ తోమర్ తెలిపారు. ఇది ఎస్ పీ గ్లోబల్, క్రిసిల్ (ఒక ఎస్ పీ గ్లోబల్ కంపెనీ) విభాగాలు, విధుల నుంచి నిపుణులను ఒకచోట చేర్చినట్లు అయిందన్నారు. కొత్తగా ఆవిష్కరించిన ఇండియా రీసెర్చ్ చాప్టర్కు ఎకనామిక్స్, టెక్నాలజీ, జెనరేటివ్ ఏఐ, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఆటోమోటివ్, కంట్రీ రిస్క్, క్యాపిటల్ మార్కెట్ తదితర అనేక రకాల థీమ్లను కవర్ చేసే నిపుణుల బృందం మార్గనిర్దేశం చేస్తుందన్నారు. మా ఇండియా లీడర్షిప్ కౌన్సిల్ మార్గదర్శకత్వంతో నిరంతర సంభాషణ కోసం ఒక వేదికను సృష్టిస్తున్నామన్నారు. మా గ్లోబల్ నిపుణుల లెన్స్ ద్వారా కస్టమర్లు మార్కెట్లో మార్పులను అంచనా వేయడానికి, భారతదేశ ఆర్థిక భవిష్యత్తును రూపొందించే అవకాశాలను ఉపయోగించుకునేందుకు వీలు కల్పిస్తామని తెలిపారు. ఎస్ పీ గ్లోబల్ రీసెర్చ్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్జిక్యూటివ్ స్పాన్సర్షిప్తో ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్సైట్స్, ఎనర్జీ ట్రాన్సిషన్స్, క్లీన్ టెక్ కన్సల్టింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గౌరీ జౌహర్, ఎస్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్, ఆసియా – పసిఫిక్ కంట్రీ రిస్క్ హెడ్ దీపా కుమార్ నేతృత్వంలో ఇండియా రీసెర్చ్ చాప్టర్కు నాయకత్వం వహిస్తారన్నారు. అతుల్ ఆర్య, చీఫ్ ఎనర్జీ స్ట్రాటజిస్ట్, ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్సైట్స్ ఇటీవలి ఎస్ పీ గ్లోబల్ పబ్లికేషన్, 'లుక్ ఫార్వర్డ్: ఇండియాస్ మూమెంట్'ను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. మా విశ్లేషకుల విస్తృతమైన రంగాలు, భౌగోళిక నైపుణ్యాన్ని పెంచడం. అభివృద్ధి చెందుతున్న కొత్త ప్రపంచ క్రమంలో భారతదేశం పథాన్ని ప్రకాశవంతం చేసే సమగ్రమైన, స్థిరమైన, అంతర్దృష్టితో కూడిన కవరేజీని అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# 'ఇంజనీరింగ్ క్యాంపసుల్లో ప్రశాంత వాతావరణం ఉండాలి'

ముషీరాబాద్,మేజర్న్యూస్ :బీటెక్,పాలిటెక్నిక్ డిప్లమో ఇంజనీరింగ్ కాలేజీల్లో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య గొడవలు చాపకిందనీరులా జరుగుతున్నాయి.బైటికి ర్యాగింగ్లా కన్పించకపోయినా జూనియర్ విద్యార్థులు సీనియర్ల వేధింపులకు గురవుతున్నారు.బైటపడని చిన్నగొడవల వల్లజూనియర్లకు చదువుకోవాలంటేనే ఇబ్బందిగా ఉన్న పరిస్థితులు ఉన్నాయనిపలువురు విద్యార్థులు కోరుతున్నారు.తరచూ ఫ్యాక ల్టీ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల,పారెంట్స్–ఫ్యాకల్టీ మధ్య మీటింగ్స్ నిర్వహించడం ద్వారా ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్యార్థుల మధ్యస్నేహపూర్వకమైన వాతావరణాన్ని,కెరీర్పై శ్రద్ధను పెంచే అవకాశం ఉంటుందని,పేరెంట్స్,విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్మెంట్కు సూచిస్తున్నారు.ప్రభుత్వం కూడా ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రశాంత వాతావరణం కోసం మార్గదర్శకాలను నిర్దేశించాల్సిన అవసరం ఉందని పలువురు పేరెంట్స్ కోరుతున్నారు.ప్రైవే ట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీ కొరత ఉందని, మంచి ఫ్యాకల్టీని మేనే జ్మెంట్స్ ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం



శ్రద్ధ వహించాలన కోరుతున్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు,అనుబంధ కాలాజీల్లో సైతం ఫ్యాకల్టీ కొరత ఉంది,దేశానికి ఇంజనీర్లను ఇస్తున్న కాలేజీ ఎడ్యుకేషన్ నాణ్యతగా ఉండానలి కోరుతున్నారు.సిటీ శివారు ప్రాంతాల్లో ఉన్న ఇంజనీరింగ్ క్యాంపస్ల్లోనూ,ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న వివిధ జిల్లాలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో చాపకిందనీరులా ప్రవహిస్తున్న సీనియర్ విద్యార్థుల వేదింపుల నుండి జూనియర్స్కు రక్షణ ఉండాలని,క్యాంపస్లో సామరస్య వాతావరణం ఉండాలని పేరెంట్స్ ,స్టుడెంట్స్ కోరుతున్నారు.విద్యార్థి సంఘాలు సైతం ఈ విషయమై శ్రద్ధవహించాలని కోరుతున్నారు.

**'మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలోమేనేజ్మెంట్ కోటా కోసం తీసుకున్న అడ్వాన్సు ఫీజు వెంటనే తిరిగి ఇవ్వాలి'–విద్యార్థులు**

మల్లారెడ్డి ఇంజనీరింగ్కాలేజీల్లో మేనేజ్మెంట్ కోటాలో సీట్లు పొంది,తరువాత ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీటు వచ్చి వెళ్ళిపోయిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. మేనేజ్మెంట్ కోటా సీటు గ్యారెంటీకోసం వసూలు చేసిన అడ్వాన్సు మనీని తిరిగి ఇవ్వడం లేదు.ఎన్నిసార్లు కోరినా ఇస్తామని చెబుతూనే సాకులు వెదుకుతూ ఆలస్యం చేస్తున్న సంఘటనలు చోటుచేసుకంటున్నాంయి. లబ్ధిదారంల్లైన విద్యార్థులకు వెంటనే తీసుకున్న అడ్వాన్సు ఫీజు తిరిగి వెంటనే చెల్లించాలని బాధిత విద్యార్థులు కోరుతున్నారు.

# నాగోల్ చౌరస్తాలో ధర్మభిక్షం జయంతి



ఎల్. బి. నగర్, మేజర్ న్యూస్: సిపిఐ మన్సూరాబాద్ డివిజన్ శాఖ కార్యదర్శి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ ధర్మ బిక్షం 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మవిక్షం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి భాతరాజు నర్సింహ, పూజారి అనిత, పార్వతమ్మ, స్వామి, యాదయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేత ధర్మభిక్షానికి సిపిఐ నాయకుల నివాళి




ఎల్. బి. నగర్, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, అఖిల భారత గీతా కార్మిక సమాఖ్య నిర్మాత, నల్లగొండ పార్లమెంటు మాజీ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం102వ జయంతిని గురువారం నాగోల్ చౌరస్తాలో నిర్వహించి ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చేతివృత్తిదారుల సంఘాల సమాఖ్య నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా బొమ్మగాని నాగభూషణం హాజరై మాట్లాడుతూ చేతివృత్తులు కుంటూ పాడిపోతున్నాయని, రాష్ట్రంలో ఉన్నటువంటి చేతి వృత్తి దారులందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. వృత్తిదారుల రక్షణ, వృత్తుల నైపుణ్యం కోసం రాష్ట్ర బడ్జెట్లో తగిన విధంగా నిధులు కేటాయించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ బషీర్, ఎండి. ఇస్మాయిల్, ఉడతల మల్లేష్ గౌడ్, హుస్సేన్, కే.శ్రీనివాస్, జి.రాజు, మల్లయ్య, పి.మల్లేష్, కృష్ణ, ఏ. నరసింహ పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్స్ సాధించిన మల్లేల హర్ష



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించి ,నగర శివారు మేడిపల్లి కి చెందిన మల్లేల హర్ష తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశానికి కూడా నేడు గర్వకారణమయ్యాడు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహిస్తే, తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశంలోని నలుముల నుండి ఎంతో మంది క్రీడాకారుల ముందుకొచ్చి తెలంగాణ రాష్ట్రం కొరకు గోల్డ్ మరియు సిల్వర్ మెడల్ సాధిస్తారనీ పలువురు తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహం లేక చాలామంది క్రీడాకారులు ముందుకు రాలేకపోతున్నట్లు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ లో మెడల్ సాధించిన హర్షను పలువురు క్రీడాకారులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో హర్ష లాంటి క్రీడాకారులు మరింత మంది ముందుకొచ్చి ,తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశానికి కూడా మంచి పేరు తీసుకొచ్చి మరిన్ని పథకాలు సాధించాలని క్రీడాభిమానులు కొరారు. ఢిల్లీలో లో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో మల్లెల హర్ష సిల్వర్ మెడల్ సాధించారు.

# క్యాన్సర్ వ్యాధిని విజయవంతంగా జయించిన సర్వైవర్స్

**తమ భవిష్యత్తు జీవితాన్ని ఇబ్బందులు లేకుండా గడపడానికి వీలు కలిపించే ఆఫ్టర్ కంప్లీషన్ ఆఫ్ థెరఫీని ప్రారంభించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 15 ఫిబ్రవరి నాడు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడే ఇంటర్నేషనల్ చైల్డ్ హుడ్ క్యాన్సర్ డే సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లో హాస్పిటల్ మెడికల్ ఆంకాలజీ విభాగం ఆక్ట్ (ఆఫ్టర్ కంప్లీషన్ ఆఫ్ థెరఫీ) క్లినిక్ ను ప్రారంభించారు. నేటి మధ్యాహ్నం హాస్పిటల్ లో డా కె కృూఎష్ణయ్య, ముఖ్య కార్యనిర్వహణాధికారి, బసవాతరంక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభించిన ఈ క్లినిక్ సదుపాయాన్ని డా. పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆహూతులకు స్వాగతం పలికిన హాస్పిటల్ సీఈఓ డా కె కృూఎష్ణయ్య మాట్లాడుతూ వినూత్నమైన ఐడియాతో చికిత్స పూర్తి చేసిన రోగుల బాగోగులనూ కూడా తీర్చాలనే మంది ఉద్దేశ్యంతో మెడికల్ ఆంకాలజీ విభాగం వారు క్లినిక్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ క్లినిక్ ద్వారా క్యాన్సర్ ను జయించిన వారు చికిత్స పూర్తి చేసుకొన్న పిమ్మట తమ జీవితాంతం సాధారణ జీవనాన్ని సాగించడానికి కావాల్సిన సలహాలు, సూచనలతో పాటూ ఎంతో కఠినమైన క్యాన్సర్ చికిత్స కారణంగా ఏర్పడే ఇతర్రతా ఇబ్బందులను దూరం చేసుకుంటూ సాగడానికి అవసరమైన చికిత్సను అందుకోగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ వారు మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో పెరుగుతున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం కారణంగా ఇపుడు క్యాన్సర్ ను జయించిన వారి సంఖ్య పెరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, యువకులలో వస్తున్న క్యాన్సర్ ను ఎక్కువ మందిలో నయం చేయగలుగుతున్నామని చెప్పారు. అయినప్పటికీ వీరికి జీవితాంతం వైద్యుల సలహాలు ఎంతో అవసరమని, అలాంటి వారికి ప్రత్యేక క్లినిక్ ను ప్రారంభించడం పట్ల అభినందనలు తెలియజేశారు. అంతకు ముందు ఈ ప్రత్యేకమైన క్లినిక్ ను స్థాపించడానికి గల ముఖ్య ఉద్దేశ్యాలను డా. యం వి టి కృూఎష్ణ మోహన్, సీనియర్ మెడికల ఆంకాలజిస్టు, వివరిస్తూ క్యాన్సర్ నిర్ధారించిన నాటి నుండి మొదలయ్యే క్యాన్సర్ పై పోరాటం వ్యాధి ఉన్నంత కాలం లేదా తగ్గిన తర్వాత కూడా జీవితాంతం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ పోరాటంలో కొట్టుమిట్టాడే వ్యక్తికి స్వాంతన చేకూరుస్తూ అవసరమైన సందర్భాలలో తగిన వైద్య సూచనలు అందించగలగడం ఎంతో అవసరమని చెప్పారు. ఇందుకోసమే బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ లో ప్రత్యేక క్లినిక్ ను స్థాపించడం జరుగుతోందని క్యాన్సర్ పై పోరాడి విజయ సాధించిన వారు ఈ పయనంలో ఎదుర్కొంటున్న లేదా ఎదుర్కొన్న పలు ఆరోగ్య సమస్యలకు తగిన పరిష్కారం అందించడమే క్లినిక్ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చివరగా పలువురు క్యాన్సర్ విజేతలు తమ అనుభవాలను పంచుకోగా వారు లేవనెత్తిన సందేహాలకు వైద్యులు సమాధానమిచ్చి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. కె కృూఎష్ణయ్య, డా పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ డా. సెంథిల్ రాజప్ప, హెడ్, మెడికల్ ఆంకాలజీ విభాగం,;డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్ మరియు యాడ్ లైఫ్, తో పాటూ మెడికల్ ఆంకాలజీ విభాగవు వైద్యులు డా. యం వి టి కృూఎష్ణ మోహన్, డా. వీరేంద్ర పాటిల్, డా పల్లవి మరియు హాస్పిటల్ కు చెందిన ఇతర వైద్యులు, వైద్యోతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

- హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటిన మహనీయుడు
- బంజారాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ధీరశాలి
- హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భాను సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సద్గురు శ్రీ శ్రీశ్రీ సేవాలాల్ 285వ జయంతి ఉత్సాహం అథర్వ్ నగర్ ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమం హస్తినావురం కార్పొరేటర్ సుజాత నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవము హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు సేవాచైతన్యభిలాషి బంజారాలను విధ్యార్జణ వైవు ప్రోత్సహించి బంజారాల ఆత్మగౌరవాన్ని తట్టిలేపి ఆత్మరక్షణకు మించిన ధర్మంలేదంటూ ప్రత్యర్థులపై విజయం సాధించేలా ధైర్యాన్ని నూరిపోసిన ధీశాలి అన్నారు. బంజారా జాతిలో వికసించిన కాంతిపుంజం సద్గురు సేవాలాల్ మహరాజ్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృూఎతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి వునాదులు వేశారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృూఎతి కోసం ఎంతో హితబోధ చేశాడు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం వారి నుంచి కాపాడిన గనుడని అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలో బంజారా నాయకులు చందు భీమ్లాలాలూ రఘు తదితరులు భారీ ఎత్తున రావడం జరిగింది .జై సేవాలాల్ జై జై సేవాలాల్ జై బంజారా జై జై బంజారా అనీ నినాదంతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది.గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి వునాదులు వేశారు. దీంతో శ్రీ సంత్సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని ఆమె చేరుకున్నారు.

# జోయి హాస్పిటల్స్ 'ఫ్యామిలీ ఓపీడీ కార్డు' ఆవిష్కరణ

## - రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ కన్సల్టేషన్స్




హైదరాబాద్,మేజర్ న్యూస్: : రోగులకు విశేష ప్రయోజనాలు అందించాలన్న ఉద్దేశంతో జోయి హాస్పిటల్స్ ప్రవేశ పెట్టినఫ్యామిలీ ఓపీడీ కార్డును ముఖ్య అతిథి డాక్టర్ ఉమా చల్లా, సీనియర్ గైనకాలజిస్ట్, జోయ్ హాస్పిటల్స్; అమీర్‌పేట్ లోనిజోయి హాస్పిటల్స్ లో ఆవిష్కరించారు. గౌరవ అతిథి శ్రీ రవి రాజ్, సబ్ ఇన్ స్పెక్టర్ నగర్ పోలీస్ స్టేషన్; శ్రీ ప్రియదర్శి సహగల్, , జోయి హాస్పిటల్స్; డాక్టర్ మాధుర్య రెడ్డి, జనరల్ ఫిజీషియన్, జోయ్ హాస్పిటల్స్; డాక్టర్ స్వర్ణ శ్రీ,గైనకాలజిస్ట్, జోయ్ హాస్పిటల్స్; డాక్టర్ తౌహీద్, ఆర్థోపెడిక్ సర్జన్, జోయి హాస్పిటల్స్; మరియు డి వెంకట కృూఎష్ణ రెడ్డి,సెంటర్ హెడ్, జోయ్ హాస్పిటల్స్; పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రవి రాజ్ మాట్లాడుతూ రోగులకు్ విస్తృూఎత ప్రయోజనాలు అందించే ఈ కార్డు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ సంజయ్ తపాడియా మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ కేవలం రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ డాక్టర్ కన్సల్టేషన్స్ అందజేస్తుందన్నారు. ఈ ఆరు ఫిజికల్ కన్సల్టేషన్లు అమీర్‌పేటలోని జోయి హాస్పిటల్స్‌లో ఇంటర్నల్ మెడిసిన్, గైనకాలజీ, అబ్‌స్టెట్రిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీలో ఒక వ్యక్తి లేదా ఆరుగురు సభ్యులతో కూడిన ఫ్యామిలీ పొందవచ్చన్నారు. ఈ కార్డ్ అమీర్‌పేట్ ఆసుపత్రిలో కొనుగోలు తేదీ నుంచి120 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. జోయి హాస్పిటల్స్ సోమాజిగూడ, అమీర్‌పేట్, అత్తాపూర్‌లో అత్యాధునిక ఆసుపత్రులను కలిగి ఉందని చెప్పారు. రోగి కేంద్రీకృూఎత సంరక్షణలో హైదరాబాద్‌లోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో ఒకటన్నారు.అనారోగ్యం చేస్తే సొంతంగా ఔషదాలను వాడుతున్నారని తెలిపారు. దీనివల్ల వ్యాధి తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీయ చికిత్స అనంతరం ఈ విషయం వైద్యులకు తెలియజేస్తున్నారని చెప్పారు. స్వీయ చికిత్సకు ప్రధాన కారణం భరించలేనంతగా ఉన్న కన్సల్టేషన్ రుసుమేనన్నారు. అయితే, ఆదిలోనే రోగ నిర్ధారణ చేయగలిగితే వ్యాధిని అరికట్టగలమన్నారు. ఈ అవరోధాన్ని అధిగమించడానికి నామమాత్రవు రుసుముతో ఫ్యామిలీ ఓపీడీ కార్డ్‌ను ప్రవేశపెట్టామన్నారు. ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఎంవో ప్రియదర్శి సహగల్ మాట్లాడుతూ జోయ్ హాస్పిటల్స్‌లో రోగుల శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ ఇందులో ఒక భాగమన్నారు. ఈ కార్డ్ ద్వారా కన్సల్టేషన్ ఖర్చుకు ఇబ్బంది పడకుండా అత్యుత్తమ నివుణులతో యాక్సెస్‌ను పొందవచ్చన్నారు. తరచూ డాక్టర్ కన్సల్టేషన్ అవసరమయ్యే వ్యక్తులకు, కుటుంబాలకు ఇది ఒక వరమని చెప్పొచ్చన్నారు. మధుమేహం, హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులతో బాధపడే వారికి,క్రమం తప్పకుండా వైద్యుల వద్దకు వచ్చే వారికి ఈ కార్డు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

**జోయి హాస్పిటల్స్ గురించి...** జోయి హాస్పిటల్స్ బలమైన నైతిక విలువలు, పేషెంట్-సెంట్రిక్ కేర్‌తో హైదరాబాద్‌లోని ప్రముఖ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌లలో ఒకటి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక అంతటా రోగులకు సేవలను అందిస్తోంది. మస్క్యులోస్కెలెటల్ పరిస్థితులు, గాయాలకు సంబంధించిన అత్యున్నత ప్రమాణాల సంరక్షణ, చికిత్సను అందించే ఆర్థోపెడిక్ ఇన్‌స్టిట్యూట్. సోమాజిగూడలోని జోయి హాస్పిటల్స్‌తో గ్రూప్ మొదటి ప్రయాణం 2015లో ప్రారంభమైంది. జోయి హాస్పిటల్స్, అమీర్‌పేట్ మెడిసిన్లో అన్ని ప్రధాన ప్రత్యేకతలు, జోయి హాస్పిటల్స్, అత్తాపూర్‌లో పూర్తి స్థాయి సేవలను అందిస్తుంది. నగరంలో అత్యంత విశ్వసనీయమైన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఇవి.

## మరమ్మత్తు పనులు వాయిదా...

## మంచినీటి సరఫరా యథాతథం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న సింగూరు ప్రాజెక్టులో భాగంగా ఉన్నపెద్దాపూర్ పంప్ హౌజ్ దగ్గరున్న 132 కేవీ సబ్ స్టేషన్ లో టీఎస్ పీడీసీఎల్ నిర్వహణ పనులు చేపట్టనుంది. ఈ నిర్వహణ పనులు 4 గంటల పాటు నగరంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతు ందని జలమండలి ఇంతకుముందు ప్రకటించింది. ఈ పనులు 16 ఫిబ్రవరి, శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల పాటు పైవులైనుకు చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగింది. కాబట్టి నగరంలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా యథాతథంగా కొనసాగుతుంది. మరమ్మత్తు చేపట్టే తేదిలను తిరిగి ప్రకటిస్తాము.

**IN THE COURT OF THE MACT CUM PRL., DISTRICT JUDGE AT : MAHABUBNAGAR**
**IA No.115 of 2024**
**in**
**I.A.No. 735 of 2023**
**in**
**O.P.No. of 2023**
**Between:**
**Beri Ramesh**
**...Petitioner**
**AND**
**Vakiti Venkatesh and others**
**... Respondents**
**To**
2) Raghuram Traders, Rep by Bolleddula Raghunandan Reddy, Owner of Ashok Leyland Goods Carriage - LMV bearing No.TS07UE, R/o Plot No.77/1, Gandhi Nagar Colony, Near 5th Hitention Pole, ECIL Post, Hyderabad.
Take notice that the above IA 735 of 2023, in unregistered op field for compensation U/s : 166 of M.V.Act 1988 against the respondets No.2 it is posted on 28-02-2024 for your appearance in person or through an advocate in case failed to appear before this Hon'ble Court on 28-02-2024 at 10:30AM., otherwise the petition will be decided ex-parte.
"BY ORDER OF THE COURT"
Sd/- B.Ashok Goud,
Advocate, Mahabubnagar
Cell: 9440239176

# సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ మేజర్ న్యూస్: సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఖానాజిగూడ లోని ఇందిరా గాంధీ విగ్రహము దగ్గర లంబాడి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అన్నారు. హిందూ ధర్మా న్ని బంజారాలకు తెలియ జేయడానికి జన్మించిన మహానుభావుడు సేవా లాల్ అని కొనియాడారు. సేవాలాల్ లోని భక్తి భా వం, అహింస గుణం, సామాజిక సేవ తెలియ జేసే కథనాలు అనేకం ప్రాచుర్యం పొందాయని తెలిపారు. సేవాలాల్ జగదాంబ అమ్మ వారి అనుగ్రహం పొందా రని, ఆయన నిజమైన భక్తుడ న్నారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేం దుకు సేవలాల్ బోధనలు ఎంతగానో ఉపయోగ పడ్డాయని తెలియ జేశా రు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, మున్యా నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, రాజు నాయక్, హరి నా యక్, బాలు నాయక్, బాలరాజు నాయక్, లక్ష్మ ణ్ నాయక్, హరి నాయ క్, స్థానిక నాయకులు సయ్యద్ మోసిన్, ప్రభా కర్, అశోక్, అమ్మాఎత తది తరులు పాల్గొన్నారు.

# బేగంపేట పిఎస్ నూతన సిఐగా చిర్ర రామయ్య



సికింద్రాబాద్, మేజర్ న్యూస్ :సికింద్రాబాద్ నార్త్ జోన్ పరిధిలోని బేగంపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చిర్ర రామయ్య బాధ్యతలు చేపట్టారు. 2007 బ్యాచ్ కు చెందిన రామయ్య గతంలో మారేడ్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించాడు. బదిలిపై బేగంపేటకు రాగా.. ఇంతకాలం బేగంపేటలో సిఐ గా ఉన్న భాస్కర్ మారేడ్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేం దుకు నిరంతరం తాను కృాఎషి చేస్తాన న్నారు. శాంతి భద్రత విషయంలో ప్రజలు సహకరించాలన్నారు.

# సేవాలాల్ మహారాజుకు భారతరత్న ఇవ్వాలి

## తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను కోటిలోని డిఎంహెచ్ లో తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాండు నాయక్ అధ్యక్షతన గురువారం జరిగిన ఈ ఉత్సవాలలో పలువురు గిరిజన, గిరిజనేతర ఉన్నతాధికారులు పాల్గొని సేవాలాల్ సేవలను కీర్తించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి మలేరియా డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ... గిరిజన జాతికి సేవాలాల్ చేసిన సేవలు అజరామ మని కీర్తించారు. అన్ని మతాల ప్రసిద్ధులను గౌరవించినట్లే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంతు సేవాలాల్ ను కూడా గుర్తించాలన్నారు. తన జన్మది నాన్ని ప్రతి ఏటా అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వం జరపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నేతలు పలు డిమాండ్లను ప్రభుత్వానికి తెలిపారు. సేవాలాల్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తనకు భారతరత్న అవార్డు ఇచ్చి తమ జాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన నేతలు మాట్లాడుతూ... నేటి ఆధునిక యుగంలో, తండా సంప్రదాయం క్రమంగా కనుమరుగవుతున్నదని వాపోయారు. తమ భాష, వేషధారణ, కట్టు – బొట్టు తదితరాలను ఈ తరం వారు నిలుపుకోవాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ తమకు అందజేసిన సాంప్రదాయాలను బ్రతికిస్తూ... మన ముందు తరాలకు అందజేయా లని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ వేడుకల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సేవాలాల్ ప్రసాదాన్ని అందరికీ అందజేశారు. ఈ వేడుకలలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన అధికారులు జాయింట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ ,డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ నాయక్, ఖైరతాబాద్ జోన్ డిఎంహెచ్వో డాక్టర్ వుట్ల శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ,అసిస్టె ంట్ డైరెక్టర్స్ సైఫా , రాధా అజ్మీర, గిరిజన సంఘం నాయకులు బిక్కులాల్, రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ ,రైతు కూలి సంఘం అధ్యక్షులు శోభన్ నాయక్, టీబి ఫైనాన్స్ ఆఫీసర్స్ రవికుమార్ బోడ, ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారి కే జగన్ ,ఉపా. ధ్యక్షులు మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన

## కార్పొరేటర్ మార్త వాణి ప్రసాద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కనిపిస్తున్నామని, స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలలో ఎటు వంటి ఇబ్బంది లేకుండా ఎక్కడి ప్రజలకు అక్కడ అన్నీ అందుబాటులో ఉండా లన్నదే మా అలోచన అని, ఇంకా పలు అభివృాఎద్ధి పనులు త్వరలో చేపడు తామని కార్పొరేటర్ మార్త వాణి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతి నగర్ 6వ డివిజన్ ఓల్డ్ లేక్ వ్యూకాలనీలో స్థానిక కార్పొరేటర్ మార్త వాణి ప్రసాద్ ఎన్ ఎం సి అధికారులు, కాలనీ వాసులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. చేపట్టిన పలు అభివృాఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు తోచ తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరితగా తిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాములు, మున్సిపల్ సిబ్బంది, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్, మున్సిపల్ సూపర్వైజర్ బాలరాజ్, స్థానిక ఓల్డ్ లేక్ వ్యూ కాలనీవాసులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని, 1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ దే అని. దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు. మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,నల్ల సంజీవ రెడ్డి,మనెపల్లి సాంబశివరావు,కృాఎష్ణ గౌడ్,తిరుపతి,మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,గోపాల్ నాయక్,బాలు నాయక్,శివ,రవి,తండా ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కాంగ్రెస్ హయాంలో 12 లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగింది

## బిజెపిలో చేరిన బీఆర్ఎస్ నేత పి ఎల్ శ్రీనివాస్,అలేఖ్య : -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




సికింద్రాబాద్, మేజర్ న్యూస్: కేంద్రంలో గత కాంగ్రెస్ హయాంలో 12 లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గురువారం సికింద్రాబాద్ ఎస్ వి ఐ టి లో జరిగిన బిజెపి జాయినింగ్ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా నరేంద్ర మోదీ 9 సంవత్సారాలుగా పాలిస్తున్నాడని చెప్పారు. దేశ ప్రజల సంక్షేమం కోసమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంతకు ఉంది బీఆర్ఎస్ సీనియర్ నేత పి ఎల్ శ్రీనివాస్, అలెక్య లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఓబీసి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పదవి నో అధించి బిజెపి లోకి రాలేదని ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో బిజెపిలోకి రావడం పిఎల్ శ్రీనివాస్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు,విజయ్ సూరానా, కార్పొరేటర్ కొంతం దీపిక,పెద్ది రవి,గంగాధర్ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ బీఆర్ఎస్ నేతల్లారా...మీ నోళ్లు అదుపులో పెట్టుకోండి

## • రేవంత్‌రెడ్డిని చూసి సంస్కారం నేర్చుకోండి • హితవు పలికిన మైనార్టీ నేత షేక్ మహ్మద్ మఖ్బూల్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: బీఆర్ఎస్ నేతలు తమ నోళ్లను అదుపులో పెట్టుకోవాలని, ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విషయంలో ఉపయోగిస్తున్న భాష మార్చుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, మైనార్టీ నాయకులు షేక్ మహ్మద్ మఖ్బూల్ హితవు పలికారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం, వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్ మఖ్బూల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విషయంలో బీఆర్ఎస్ నేతలు తమకు ఇష్టం వచ్చినట్లు పిచ్చికూతలు కూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ తమ ప్రభుత్వం ఓడిపోయినా ఇంకా గర్వం తగ్గకపోవడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తదితరులు మేడిగడ్డను సందర్శిస్తే కేసీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, మరి ఆయనె ందుకు నల్లగొండ వెళ్లారో అదే భాషలో రేవంత్‌రెడ్డి అంటే మొహం ఎక్కడ పెట్టుకుంటారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ది మొదటి నుంచీ ఎక్కడ మాట్లాడినా, ఏ విషయం మాట్లాడినా అసభ్య పదజాలమేనని, చింత చచ్చినా పులుపు చావలేదన్న చందంగా ఓడిపోయినా కూడా ఇంకా భాష మారకపోవడం ఆయన అహంకారానికి పరాకాష్టగా మఖ్బూల్ వర్ణించారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా బీఆర్ఎస్ నాయకులు కూడా తమ ఇష్టం వ చ్చినట్లు వాగుతున్నారని, ఇది వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కేటీఆర్, హరీశ్‌రావుకు కూడా గర్వం తగ్గలేదని వారు ఉపయోగిస్తున్న భాష స్పష్టం చేస్తోందని, వారి గర్వమే వారిని ప్రతిపక్షంలో నిలబెట్టిందన్నారు. ఇంకా మారకపోతే భవిష్యత్తులో ఆ స్థానం కూడా దక్కదని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ తుంటి విరిగి ఆసుపత్రిలో ఉంటే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుటాహుటిన వెళ్లి పరామర్శించారని, ఆయకున్న సంస్కారం బీఆర్ఎస్ నేతలకు ఉండొద్దా అని షేక్ మఖ్బూల్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రారంభంలోనే వారిపై తండ్రీ, కూతురు, కొడుకూ, అల్లుడు, అనుచరులు విరుచుకుపడు తుండడం విడ్డూరమని, మరి ఈ పది సంవత్సరాలు వారేం చేశారో చెప్పాలన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని మెక్కడానికే వారికి సమయం సరిపోయిందేమో అని ఆరోపించారు. ఇంతకాలం రంజాన్ కానుకలు, క్రిస్మస్ కానుకలంటూ మైనార్టీలను వాడుకున్నారని, ఇంకా మైనార్టీలను మోసపుచ్చాలని చూస్తే పప్పులు ఉడకవన్నారు. మైనార్టీలు కళ్లు తెరిస్తే మీకు ఆ ప్రతిపక్ష హోదా కూడా ఉండదని గుర్తుపెట్టుకో వాలన్నారు. సంవత్సరానికి ఒక్కసారి ఇచ్చే ఒక్క జత బట్టలకోసమే మైనార్టీలు ఆశపడి ఉంటారనుకోవడం వారి భ్రమ అని ఆయన తెలిపారు. ఇంతకీ 12 శాతం రిజర్వేషన్ సంగతి ఏమైందని ఆయన ప్రశ్నించారు. చేతనైతే మాజీ సీఎం కేసీఆర్ తనకున్న అనుభవంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచి సలహాలివ్వాలి, అంతేగానీ దుర్భాషలాడడం సబబు కాదని, ఆ పద్ధతిని మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 12 మంది విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతిని అందజేసిన డి.ఈ.ఓ. రోహిణి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని,రాష్ట్ర స్థాయి పోటీలకు 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి,పర్యావరణ పరిరక్షణ పరిశోధన సంస్థ సంయుక్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం-2024లో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రొత్సహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డి.ఈ.ఓ. ఆర్. రోహిణి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు జిల్లా స్థాయిలో పలు పోటీలను ఈనెల 12వ తేదిన నాంపల్లి ప్రభుత్వ మోడల్ ఆలియా ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలో 40 పాఠశాలలనుంచి 230 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ గుప్తా సహకారం,రిటైర్డ్ సైన్ అధికారి జి. ప్రభాకర్,రిటైర్డు డిప్యూటీ ఈ.ఓ. స్వరాజ్‌కుమార్,సిపిరీచ్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్‌రత్నం,డ్రాయింగ్ మాస్టర్ నరేందర్‌లు న్యాయ నిర్ణేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయికి ఏంపికైనా 12 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లను,మెమోంటోలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెరిగేలా తగిన చర్యలు తీసుకుని, వారిలో దాగిఉన్న ప్రతిభను నిత్యం పదును పెడితేనే అన్ని రంగాల్లో విద్యార్థులు రాణిస్తారన్నారు.

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఏంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.....**

ఉపన్యాసంలో ఫిజ్జా ప్రథమ స్థానంలో,ప్రేమా బెడియా ద్వితీయ స్థాయిలో,సనా



ఫాతిమా తృతీయ స్థానంలో ఉన్నారు. పెయింట్ విభాగంలో షాహీన సుల్తానా,ప్రథమ స్థానంలో,చందు,ద్వితీయ స్థానంలో, ఏంజెల్ రాజ్‌పురోహిత్,తృతీయ స్థానంలో నిలిచారు. పోయేట్రి విభాగంలో ఎం.సాయి కృష్ణ ప్రథమ స్థానంలో,రూఖయ్య భాను ద్వితీయ స్థానంలో,ఆరోష్ ఆజాం తృతీయ స్థానంలో ఉన్నారు. సాంగ్స్‌లో దేవి ప్రసాద్,ప్రథమ,రామ్ చరణ్,ద్వితీయ,వర్షిణి,తృతీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ నాంపల్లి జోన్ అధికారి బానోతు వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఫస్ట్ రియాల్టీ+ కాన్‌క్లేవ్ ఎక్సలెన్స్ అవార్డులు 2024



మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్లోని నోవాటెల్ కన్వెన్షన్ సెంటర్లో రియల్టీ+ కాన్క్లేవ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 మొదటి ఎడిషన్ ఘనంగా ముగిసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్కు చెందిన ప్రముఖులు రియల్టీ+ కాన్క్లేవ్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 యొక్క మొదటి ఎడిషన్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రొఫెషనల్లు నాలెడ్జ్ షేరింగ్ కాన్క్లేవ్లో చేరారు, తరువాత సాయంత్రం అవార్డు ప్రదానం జరిగింది. ట్రెండ్సెట్టింగ్ ఈవెంట్ను - సత్య గ్రూప్ సమర్పించగా , క్రెడాయ్ హైదరాబాద్ భాగస్వామ్యం తో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పవర్డ్ బై భాగస్వామిగా - అప్ప్రైస్ వ్యవహరించింది.

## రచయిత్రుల వేదిక 'అక్షరయాన్ '-రమాదేవి కులకర్ణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'అన్నీ తెలిసిన అయ్యకు వందనం'-ఆధ్యాత్మిక పుస్తకం పారాయణ గ్రంథంలా ఉంటుంది. షిర్డిసాయిబాబా తాత్విక సత్యాలను అంతర్లీనంగా చెబుతుంది . ఈపుస్తకం 52 అధ్యాయాలు ఉంటాయి. కరోనా సమయంలో రచయిత్రి రమాదేవికులకర్ణి ఊహల్లోనుండి అలవోకగా జాలువారిన భావచైతన్యంగా ఈపుస్తకం మనలో దైవంపట్లప్రేమను రగిస్తుందనడంలో సందేహం లేదు. చెత్తబండి -దీర్ఘకవిత ద్వారా ప్రతీకాత్మక ంగా సమాజప్రగతికి అడ్డు ఉన్న చెత్తను తొలగించుకుని ప్రగతిని సాధించాలనే సందేశం ఉంటుంది. బుక్‌ఫెయిర్‌లోని మహిళారచయిత్రుల రచనల వేదిక అక్షరయాన్-ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రమాదేవి కులకర్ణి మాట్లాడుతూ- 'విశ్వవ్యాప్తంగా ఉన్న దైవాన్ని తెలుసుకోవాలంటే గురువు ద్వారానే తెలస్తుంద ని అన్నారు. గురువుబోధనలను పాటించాలన్నారు. దైవాన్ని ఫ్రెండ్‌గా భావించాలని అన్నారు. మనపూజా విధానాలు కూడా దైవాన్ని మనకు దగ్గరగా భావించడం జరుగుతుందని గణపతి,దసరా,సత్యనారాయణ స్వామి ఇతర దేవుళ్ళపూజలు ఇదే సందేశమిస్తాయన్నారు. నమ్మకం ఉండాలి కానీ మూఢనమ్మకాలు వుండొద్దని, ఆధ్యాత్మిక మార్గంలో ఈ సూత్రాన్ని పాటించాలని తెలిపారు.'ప్రసిద్ధ కవయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి నేతృత్వంలో 1500 ప్లస్ రచయిత్రులకు వేదికగాఅక్షరయాన్ -ఏర్పాటు అయ్యిందన్నారు. కరోనా,విత్తన సదస్సు, చిన్నపిల్లలపై లైగింక వేధింపులపై గ్రౌండ్ రిపోర్టు 'పసిమొలకలు రుధిరజ్వాలలు' ,షీటీమ్స్ .ప్రభుత్వంపథకాలపై స్త్రీలకోసం,సమాజం కోసం బాధ్యతతో ఎన్నో రచనలను అక్షరయాన్ సమాజానికి అందించిందన్నారు బాల కవులు,కవయిత్రులు కూడా అక్షరయాన్‌లో న్నారని కులకర్ణి పేర్కొన్నారు. ఇండియా మొత్తం తెలుగు రైటర్స్ ఈ గ్రూప్ లో ఉన్నారని తెలిపారు. మహిళలు,సమాజానిక సంబంధించిన పుస్తకాలు,రచయిత్రులే రాసిన పుస్తకాలు అక్షరయాన్ స్టాల్ లో లభిస్తాయని రమాదేవి కులకర్ణి తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పుట్టిన రోజు పురస్కరించుకుని ఆయన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖైరతాబాద్ కంటెస్ట ఎఎల్ఏ, టీపీసీసీ కార్యదర్శి విజయారెడ్డి, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మోహన్ యాదవ్ తదితరులు.

**మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

# జిహెచ్ఎంసి కార్మికులకు 200 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలి

## • కార్మికుల 11వ మహాసభల్లో తీర్మానం • ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పి. వెంకటయ్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి హెల్త్, శానిటరీ ,జవాన్ వెల్ఫేర్ అసోసియేషన్ 11వ వార్షికోత్సవ మహాసభలు కాచిగూడ లోని సత్యా నగర్ కమిటీ హాల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటయ్య ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలవేసి మహాసభలను ప్రారంభించారు. ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రేమానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి ల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ అదిల్ షరీఫ్ పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగి ంచారు. కార్మికులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెండింగ్ సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని కార్మికులంతా ఐక్యమ త్యంతో ఉండి తమ హక్కులను సాధించు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అసోసియేషన్ నేతలు కొన్ని డిమాండ్లను ప్రభుత్వానికి తెలిపారు. కార్మికులకు 200 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని, సొంత ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని, రిటైర్మెంట్ అయిన రోజునే బెనిఫిట్స్ అన్ని అందజేయాలని తీర్మానించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ తీర్మానాల పత్రాన్ని అందజేస్తామని వెల్లడించారు. జిహెచ్ఎంసి పరిధిలో దాదావు 200 మంది కార్మికులు పాల్గొన్న ఈ మహాసభల్లో ,నూతన అధ్యక్షుడునీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ కి గత 11 సంవత్సరాలుగా అధ్యక్షునిగా కొనసాగుతున్న పి. వెంకటయ్యను కార్మికులంతా ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. తదుపరి కమిటీని తాము త్వరలో ప్రకటించనున్నట్లు నూతన అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ మహాసభల్లో గ్రేటర్ హైదరాబాదులోని 150 డివిజన్లకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిని విజయవంతంగా జయించిన సర్వైవర్స్ కోసం ఏ సీ టి కార్యక్రమాన్ని ప్రారంభించిన బసవ తారకం ఆసుపత్రి

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధిని విజయవంతంగా జయించిన వారికోసం బసవతారకం ఇండో అమెరికన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆక్ట్ పేరుతో ( ఆఫ్టర్ కంప్లిషన్ థెరపీ ) తమ భవిష్యత్తు జీవితాన్ని ఇబ్బందులు లేకుండా గడపడానికి వీలు కలిపించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్.15 ఫిబ్రవరి నాడు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడే ఇంటర్నేషనల్ చైల్డ్ హుడ్ క్యాన్సర్ డే సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లో హాస్పిటల్ మెడికల్ ఆంకాలజీ విభాగం క్లినిక్ ను ప్రారంభించారు. గురువారం మధ్యాహ్నం హాస్పిటల్ లో డా కె కృష్ణయ్య, ముఖ్య కార్యనిర్వహణాధికారి, బసవాతరంక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రారంభించిన ఈ క్లినిక్ సదుపాయాన్ని డా. పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆహూతులకు స్వాగతం పలికిన డా కె కృష్ణయ్య, సంస్థ సి.ఈ.వో మాట్లాడుతూ వినూత్నమైన ఐడియాతో చికిత్స పూర్తి చేసిన రోగుల బాగోగులనూ కూడా తీర్చాలనే మంది ఉద్దేశ్యంతో మెడికల్ ఆంకాలజీ విభాగం వారు క్లినిక్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ క్లినిక్ ద్వారా క్యాన్సర్ ను జయించిన వారు చికిత్స పూర్తి చేసుకొన్న పిమ్మట తమ జీవితాంతం సాధారణ జీవనాన్ని సాగించడానికి కావాల్సిన సలహాలు, సూచనలతో పాటూ ఎంతో కఠినమైన క్యాన్సర్ చికిత్స కారణంగా ఏర్పడే ఇతర్రతా ఇబ్బందులను దూరం చేసుకుంటూ సాగడానికి అవసరమైన చికిత్సను అందుకోగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ వారు మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో పెరుగుతున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం కారణంగా ఇవుడు క్యాన్సర్ ను జయించిన వారి సంఖ్య పెరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, యువకులలో వస్తున్న క్యాన్సర్ ను ఎక్కువ మందిలో నయం చేయగలుగుతున్నామని చెప్పారు. అయినప్పటికీ వీరికి జీవితాంతం వైద్యుల సలహాలు ఎంతో అవసరమని, అలాంటి వారికి ప్రత్యేక క్లినిక్ ను ప్రారంభించడం పట్ల వారికి అభినందనలు తెలియజేశారు.అంతకు ముందు



ఈ ప్రత్యేకమైన ప్రత్యేక క్లినిక్ ను స్థాపించడానికి గల ముఖ్య ఉద్దేశ్యాలను డా. యం వి టి కృష్ణ మోహన్, సీనియర్ మెడికల ఆంకాలజిస్టు, వారు వివరిస్తూ క్యాన్సర్ నిర్ధారించిన నాటి నుండి మొదలయ్యే క్యాన్సర్ పై పోరాటం వ్యాధి ఉన్నంత కాలం లేదా తగ్గిన తర్వాత కూడా జీవితాంతం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ పోరాటంలో కొట్టుమిట్టాడే వ్యక్తికి స్వాంతన చేకూరు స్తూ అవసరమైన సందర్భాలలో తగిన వైద్య సూచనలు అందించగలగడం ఎంతో అవసరమని చెప్పారు. ఇందుకోసమే బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ లో ప్రత్యేక క్లినిక్ ను స్థాపించడం జరుగుతోందని క్యాన్సర్ పై పోరాడి విజయ సాధించిన వారు ఈ పయనంలో ఎదుర్కొంటున్న లేదా ఎదుర్కొన్న పలు ఆరోగ్య సమస్యలకు తగిన పరిష్కారం అందించడమే క్లినిక్ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో చివరగా పలువురు క్యాన్సర్ విజేతలు తమ అనుభవాలను పంచుకోగా వారు లేవనెత్తిన సందేహాలకు వైద్యులు సమాధానమిచ్చి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. కె కృష్ణయ్య, ; డా పూర్ణ కుర్కురే, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీ డా. సెంథిల్ రాజప్ప, హెడ్, మెడికల్ ఆంకాలజీ విభాగం, డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్ మరియు యాడ్ లైఫ్, తో పాటూ మెడికల్ ఆంకాలజీ విభాగపు వైద్యులు డా. యం వి టి కృష్ణ మోహన్, డా. వీరేంద్ర పాటిల్, డా పల్లవి మరియు హాస్పిటల్ కు చెందిన ఇతర వైద్యులు, వైద్యోతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతి

## కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : డివిజన్ లో నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... హిమాయత్ నగర్ డివిజన్లో పలు ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు, కమ్యూనిటీ హాల్స్, పలుబస్తీల్లో నూతనంగా నిర్మి ంచాలని చెప్పారు. అనేక ప్రాంతాల్లో ఫుట్ పాతులు ఆక్రమణకు గురికావడంతో పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. తన వినతి పత్రాన్ని పరిశీలించిన కమిషనర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ సమస్యల ను అతి త్వరలో పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రహమత్‌నగర్‌లో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

### -పాల్గొన్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



రహమత్‌నగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఇక్కడి శ్రీశ్రీశ్రీ మెర్యామాయాడి సంత్ గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, బంజారా సోదరులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది : కొలన్ శ్రీనివాస రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణలోని అన్ని వర్గాల అభ్యున్నతి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా కమిటీ సభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆప్షనల్ సెలవు దినంగా ప్రకటించడం బంజారాలకు ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ ఇమామ్ ప్రతాప్‌ను సత్కరించిన కార్వాన్ కాంగ్రెస్ నేత ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా మైనార్టీ చైర్మన్ ఇమామ్ ప్రతాప్ బుధవారం గోల్కొండ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ ప్రత్యేకంగా ఘన స్వాగతం పలికి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్ ఇండియా చైర్మన్ సమక్షంలో కార్వాన్ నియోజకవర్గంకు చెందిన పలువురు బి.ఆర్.ఎస్.,మజ్లీస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జీ షేఖ్ అక్బర్ హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ 22వ వార్షికోత్సవం





అల్లాపూర్, మేజర్ న్యూస్ : పర్వత్ నగర్ లో గల శ్రీ దుర్గా మల్లీశ్వరి దేవి ఆలయం 22వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటట్ సబిహా బేగం పాల్గొన్నారు. వారికి కమిటీ సభ్యులు సుంకన్న, రాజారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే ఆలయ అర్చకులచే అమ్మవారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీనగర్ అధ్యక్షులు బాబా, అధిక సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు





జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, 53 వ కల్యాణోత్సవ మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జేక్ శేఖర్ యాదవ్, ఆలయ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు వున్నా రెడ్డి, బీజేపీ నాయకులు మేకల సురేష్ రెడ్డి, మోతె శ్రీనివాస్ యాదవ్, సిద్దిరాం రెడ్డి, ఓరుగంటి నరేష్, వసుందర, గండి రాజు యాదవ్, మాధవులు అరుణ్ కుమార్, ముప్పిడి రవి, జగ్గు, రేవంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సమాజ అభివృద్ధికి చైతన్యానికి కృషిచేసిన మహానీయుడు : కోలన్ గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బంజారా సమాజ అభివృఎద్ధికి చైతన్యానికి కృఎషిచేసిన మహానీయుడని, యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణిస్తూ, సమాజానికి ఆయన చేసిన సేవలను సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి కొనియాడారు. గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యులు, కార్పొరేటర్ బాలాజీ నాయక్, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, వెంకటేష్, బంజార సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బేగంబజార్‌లోని బర్తన్‌బజార్-బేగంబజార్ ఛత్రీలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టండి-బద్దం సతీష్‌గౌడ్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గంలోని సిద్దిఅంబర్‌బజార్,బర్తన్‌బజార్,బేగంబజార్ ఛత్రీ ప్రాంతంలో నిత్యం వ్యాపార లావాదేవీలు భారీగా కొనసాగుతున్నందున, ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నందున,వెంటనే బల్దియా అధికారులు తగిన చొరవ తీసుకుని రోడ్డు వెడల్పు పనులు చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ కోరారు. ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టడం,అక్రమంగా సెల్లార్లు నిర్మించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టి నిబంధనలనుకూడ తుంగలో తొక్కుతున్నారని ఆయన చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఈ ప్రాంతంలో పాదాచారులు రాకపోకలు కొనసాగించడంలోకూడ తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన వాపోయారు. సైకిల్, ద్విచక్రవాహనాదారులు,కార్లుకూడ ఈ



ప్రాంతంలోనే రాకపోకలు కొనసాగించడం వల్ల,మరి ంత ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతు న్నాయని, వ్యాపారులు,భవన యాజమాన్యాలుకూడ బల్దియా నిమయ నిబంధనలకు అనుగుణంగా వ్యవహారించకపోవ డంతోనే ఈ ప్రాంతంలో సమస్యలు తలెత్తుతున్నా యని,రోడ్డు వెడల్పు పనులు చేపడితే,ఈ సమస్యలన్ని పూర్తిగా పరిష్కారానికి నోచుకుని ,ట్రాఫిక్ ఫ్రీ మార్కెట్లుగా దర్శనమిస్తాయని బద్దం సతీష్‌గౌడ్ బల్దియా అధికారులను కోరుతున్నారు.

## అయోధ్యలోని హనుమాన్ ఘడ్‌వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి బాస్ తరపున నిత్యావసరాల సరుకుల తరలింపు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఅయోధ్యలోని హనుమాన్ ఘడ్‌వద్ద భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన పంపిణీకి కావల్సిన నిత్యావసర వస్తువుల లారీ తరలింపు కార్యక్రమం గురువారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ ప్రధాన కార్యాలయంవద్ద అయోధ్యకు తరలించే నిత్యావసర వస్తువుల తరలింపు లారీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా మఠ్ మందిర్ అధ్యక్షులు ఎం. రామారాజు,ఇన్‌కం టాక్స్ కమీషనర్ బి. బాలకృష్ణ,వి.హెచ్.పి.తెలంగాణ జాయింట్ సెక్రెటరి డా. ఆర్. శశిధర్,లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లతలు పాల్గొని,కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాస్ సంస్థ అందిస్తున్న సామాజీక సేవా కార్యక్రమాలు ఎంతో అమోఘమని,తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ చిన్నారులను అక్కున చేర్చుకోవడం,గోశాల నిర్వహణ,ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు తాగునీటి సరఫరా వంటి సేవా కార్యకమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. అయోధ్యలోని హనుమాన్ ఘడ్‌వద్ద ప్రతి రోజు సుమారు 30వేల మంది భక్తులకు అల్పాహారం, అన్న,ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ప్రశంసనీయమన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనేవారు మరిన్ని వివరాలకు ఫోన్ 9848083376 అనే నెంబర్‌ను,తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్,కోశాధికారి ఎం. రాకేష్, వెంకటేష్ గురుస్వామి, విజేందర్‌రెడ్డి, నర్సింగ్‌రావు,వై. ఆశోక్,ఎన్. జగదీష్, సంతోష్, బిక్షపతి, దేవేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ.ఎం.ఆర్.ఐ.గ్రీన్ హెల్త్ సర్వీస్ కార్యక్రమంకు సంబంధించి బ్రోచర్ ఆవిష్కరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈ.ఎం.ఆర్.ఐ.గ్రీన్ హెల్త్ సర్వీసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఉషారెడ్డి,ఈ.ఎం.ఎల్.డిపార్టుమెంటు తరపున ఆనంద్‌కుమార్, 108 తరపున రంగారెడ్డి జిల్లా అధికారి రమేష్, స్కూల్ హెడ్ మాస్టర్ ఎం. శంకర్,వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి హెడ్మాస్టర్ మాధవరెడ్డి,స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,మెడికల్ టెక్నీషియన్,పైలెట్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ హెచ్.ఎం.,ఉపాధ్యాయులు, విద్యార్థులు,మెడికల్ టెక్నిషియన్స్,పైలెట్లు పాల్గొన్నారు.



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్లో గల శ్రీ దుర్గా మల్లీశ్వరి దేవి ఆలయం యొక్క 22వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరిచంద్ర రెడ్డి మరియు సెక్రెటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొనడం జరిగింది. వారికి కమిటీ సభ్యులు సుంకన్న, రాజారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే ఆలయ అర్చకులచే అమ్మవారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్, సెక్రెటరీ హరికృాఎష్ణ, వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్ మేడ్చల్ జిల్లా ఎగ్జిట్ మెంబర్ సుదర్శన్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గచ్చిబౌలిలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ 285 జయంతి ఉత్సవాలు

## నివాళులు అర్పించిన బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సేవాలాల్ జయంతి వేడుకలు గచ్చిబౌలి డివిజన్ ,నేతాజీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాల్లో బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కోసం పోరాడిన ధీరుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు , గిరిజనులు ఆర్ధికంగా, రాజకీయంగా ఎదుగుదలకు, అభున్నతి కోసం కృాఎషి చేస్తున్నది ,కృాఎషి చేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రవి నాయక్ , రాయుడు, దశరథ్ నాయక్ ,గణేష్ నాయక్ ,రాజు నాయక్ ,ప్రమోద్ నాయక్ ,సురేష్ నాయక్ ,విఠల్ నాయక్ ,శంకర్ నాయక్, శంకర్ ,అనిల్ నాయక్ , బాలరాజు ,స్థానిక కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బంజారాల ఆరాధ్యుడు సద్గురు సేవాలాల్ మహరాజ్ 283 జయంతి వేడుకలు శేరిలింగంపల్లి డివిజన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృాఎద్ధికి కృాఎషి చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ అని అన్నారు. సేవాలాల్ మహారాజు బంజారాల ఆరాధ్యదైవ మని హిందూ ధర్మం గొప్పతనం బంజరలాకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృాఎష్ణ రెడ్డి, విష్ణు, శ్రీనివాస్ నాయక్, మునియా నాయక్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, సురేష్ రాథోడ్, అమర్ సింగ్, వెంకట్ రావు నాయక్, బాబు నాయక్, గోపాల్ చిన్న రాథోడ్, భాష్య నాయక్, దేవా నాయక్, రాజు నాయక్, గోపాల్ పవర్ సేవాలాల్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల గొంతుక ధర్మ బిక్షం

## గౌడ నేత అంబాల నారాయణ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దున్నేవాడిదే భూమి , గీసే వాడిదే చెట్టు.. అనే నినాదంతో పేద ప్రజలు, కష్టజీవులు, గౌడ కార్మికుల పక్షాన నిలిచిన మహనీయుడు బొమ్మ గాని ధర్మభిక్షమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. గురువారం బాగ్ లింగం పల్లి లోని బీసీ భవనంలో గౌడ జాతి కల్పవృాఎక్షం బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ 102 వ జయంతి వేడుకలను బీసీ నాయకులు చీమల జగదీష్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబాల నారాయణ గౌడ్ ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఆయన అభిమానుల సమక్షంలో నివాళి అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఉక్కుమనిషి ధర్మ బిక్షం గౌడ్ విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించేవాడు అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత కోసం రాత్రపూట బడులు నడిపిన అక్షర యోధుడు అన్నారు. పీడిత ప్రజల కోసం రైతాంగ సాయుధ పోరాటంలో లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిన పోరాటయోధుడన్నారు ఉత్తమ పార్లమెంటు సభ్యులుగా నేటి తరం ప్రజా నేతలకు ఆదర్శంగా నిలిచాడు అన్నారు. అసెంబ్లీలో పేద ప్రజల సమస్యల పైన గళమెత్తిన ప్రజానాయకుడు బొమ్మగాని ధర్మభిక్షమని కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఆదర్శనీయుడుగా నిలిచిన ధర్మ బిక్షం, ఆశయాల సాధనకు మనమందరం కృాఎషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్, గంగాధర్, శ్రీహరి, హరీష్ రూడ ,దొమ్మేట వెంకటేశం, ఘోర, అశోక్ ,ఉపేంద్ర యాదవ్ ,దివ్యశ్రీ ,మాధవి, మాధవచారి, శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

## అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్ మినీ ఫంక్షన్ హాల్లో అల్లాపూర్ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ సేవలను స్మరిస్తూ హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుషుడయ్యారని, బంజారా కమ్యూనిటీ ఆరాధ్య దైవంగా హిందూ ధర్మాన్ని గొప్పతనాన్ని బంజారాలకి తెలియ చేయడానికి జన్మించిన మహానుభావునిగా భావించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రు నాయక్, జనరల్ సెక్రెటరీ భాస్కర్ నాయక్, గోపాల్ నాయక్, కళ్యాణ్ నాయక్, బాబా, టిఆర్ఎస్ రాజు, జ్ఞానేశ్వర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, పార్వతమ్మ, లక్ష్మి, చిట్టెమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపుతున్న 'తెలుగు సాహిత్య సభలు'

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలుగు శాఖ,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మూడురోజుల తెలుగు సాహిత్యమహాసభలు ప్రారంభమయ్యాయి. ఆర్ట్స్ కాలేజీ లో ఈ సభలు జరుగుతున్నాయి. తెలుగుశాఖ అధ్యక్షుడు ప్రొ.సి.కాశీం ఈ సభలకు అధ్యక్షత వహించారు. కేంద్రసాహిత్య అవార్డు గ్రహీత, ప్రముఖ కవి ,తెలుగువిశ్వవిద్యాలయం పూర్వ వీసీ ప్రొ.ఎన్.గోపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి, ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్, తెలుగు విశ్వ విద్యాలయం వీసీ తంగెడ కిషన్‌రావు,డా.కే.శ్రీనివాస్,ప్రొ.చింతాగణేష్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్,ప్రొ.సాగి కమలాకరశర్మ అతిథులుగా పాల్గొన్నారు. కవిత్వ తత్త్వం,కథాసందర్భం,కవితావసంతం–శీర్షికన సభాకార్యక్రమాలు కొనసాగాయి. డా.నందినిసిధారెడ్డి,ప్రొ.సూర్యధనుంజయ్,ఓల్గా,అందెశ్రీ,జయరాజు, విమలక్క, నలిగ ంటి శరత్,కొండేపూడినిర్మల,దర్భశయనం శ్రీనివాసాచార్య, ప్రొ. నిత్యానందరావు పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా యూనియన్ స్పోర్ట్స్,గేమ్స్ మెమోంటోను జిల్లా కలెక్టర్‌కు అందజేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్. ఎం. హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకుగాను,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిని గురువారం మర్యాద పూర్వకంగా ఆయన ఛాంబర్‌లో జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీకల్సి మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం పిలుపు మేరకు ఈనెల 16వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంటనుంచి రెండు గంటలవరకు యావత్ జిల్లా ఉద్యోగులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులపట్ల అనుసరిస్తున్న విధానంపై ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్‌చేసే ఆలోచనపై కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపట్ల మొండి వైఖరి,సి.పి.ఎస్. విధానంను రద్దుచేసి, పాత పెన్షన్ విధానంను అమలు చేయాలన్నారు. ఇతర అంశాలపై నల్ల బ్యాడ్జిలు తొలగి నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించడానికి అనుమతి కోరాలన్నారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులందరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని నల్ల బ్యాడ్జిలు ధరించి, నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ముజీబ్‌హుస్సేనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్, బి. శంకర్, ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజార భవన్ లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి 285వ జయంతి వేడకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 285 వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బంజారా హిల్స్ లోని సంత్ సేవాలాల్ బంజారా భవన్ లో ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలి, మాజీ మంత్రి జానా రెడ్డి లతో పాటు, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ గార్లతో కలిసి కార్యక్రమం లో టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బంజారా ల అభివృాఎద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని , రానున్న రోజుల్లో బంజారా ల అభివృాఎద్ధి కి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీనిచ్చారు. ర్యకక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో పాటు బంజారా సంగ్ ప్రతినిధులు బంజారా సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మేజర్ న్యూస్, కాప్రా : కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ యొక్క నూతనకార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పనగట్ల చక్రపాణిగౌడ్, కోశాధికారిగా చిత్తుల కిషోర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ సిటిజన్ కమిటీ కన్వీనర్ గా చల్లా వీరేశము ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులకు, కోశాధికారులకు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, చల్లా వేరేశం లు ఎన్నికయిన కమిటీ మెంబెర్లకు శాలువాతో సత్కరించి వారిని అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ ముఖ్యలు పాల్గొనడం జరిగింది.